TS-11-0036701

నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

మంచిమాట

ఆలోచించు. కానీ సమయం మించిపోకముందే ఆలోచనను కట్టిపెట్టి ఆచరణకు దిగు.

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 66 బుధవారం, నవంబర్ 04, 2026 , పేజీలు - 12 వెల : 2/-

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై

సర్కారు దృష్టి

● మహారాష్ట్రతో నిరంతర చర్చలు జరపాలి ● ముంపు భూముల వివరాలు, పరిహారంపై పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి ● సాగునీటి శాఖ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్,నవంబర్ 3 : తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూముల వివరాలు, పరిహారం చెల్లింపు, గతంలో కుదిరిన ఒప్పందాలు తదితర అంశాలపై పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ విషయంలో ఎలాంటి సందిగ్ధత లేకుండా అవసరమైన పత్రాలను సిద్ధం చేసి మహారాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని స్పష్టం చేశారు.మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి తుమ్మిడిహెట్టి బ్యారేజీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ప్రాజెక్టుకు సంబంధించిన మిగతా2లో...

శాసనమండలి ప్రాంగణం అభివృద్ధికి

కార్యాచరణ

- పర్యావరణహిత, సుస్థిర అభివృద్ధికి ప్రాధాన్యం: సీఎస్ సంజయ్ జాజు



ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. పాలకులు

సృష్టించిన కరువు!

● కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడంతోనే రైతులకు సాగునీటి కష్టాలు ● గోదావరి, కృష్ణా నుంచి సముద్రంలోకి వృథాగా వెళ్తున్న వందల టీఎంసీల నీరు ● కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్,నవంబర్ 3 : తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో నదులు ప్రవహిస్తున్నా రైతుల పొలాలకు సాగునీరు అందకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతోనే కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను నిర్లక్ష్యం మిగతా2లో...



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు పొడిగింపు

- నామినేషన్ల దాఖలు చివరి రోజు వరకు దరఖాస్తుకు అవకాశం

హైదరాబాద్,నవంబర్ 3 : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువును పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తి పలువురు పట్టభద్రులు నమోదు మిగతా2లో...

అర్హులైన పేదలందరికీ

ఇందిరమ్మ ఇండ్లు

నియోజకవర్గానికి 5,500 ఇళ్లు.. ఉపాధి ఉన్న ప్రాంతాల్లోనే నిర్మాణాలు

వచ్చే బోనాల నాటికి గృహప్రవేశాలు..

ఈ-లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక





కేసీఆర్ పాలనలో తెలంగాణ

సంపద దోపిడీ

- 74 వేల ఉద్యోగాలు కల్పించాం..

మరోసారి భూసర్వేకు చర్యలు: పొంగులేటి



హైదరాబాద్,నవంబర్ 3 : గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర సంపదను స్వార్థ ప్రయోజనాల కోసం కొల్లగొట్టారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్న కేసీఆర్ పేదల కష్టాలను పట్టించుకోలేదని విమర్శించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లిలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.**మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తాం** ప్రతిపక్ష నేతలు తమ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. గతంలో వరి సాగు చేసే రైతులను నిరుత్సాహపరిచారని, మిగతా2లో...

సైబర్ నేర ముఠాలపై

ఉక్కుపాదం

- 13 రాష్ట్రాలు, 11 కేంద్ర సంస్థలతో హైదరాబాద్‌లో సమన్వయ సమావేశం



హైదరాబాద్,నవంబర్ 3 : దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న సైబర్ నేర ముఠాలను కట్టడి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని టీజీఐసీసీసీలో జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ (జేసీసీటీ-4) సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి 13 రాష్ట్రాల నుంచి 45 మంది పోలీసు అధికారులు, 11 కేంద్ర, ఇతర సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రాల మధ్య సమాచార మార్పిడి, సైబర్ నేరాల కేంద్రాల గుర్తింపు, నేర ముఠాలపై ఉమ్మడి దర్యాప్తు, సంయుక్త దాడులపై చర్చించారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సమావేశాన్ని ప్రారంభించగా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, మిగతా2లో...

ఏపీలో కూటమికే పట్టం!

● పట్టణ స్థానిక సంస్థల్లో ఆధిక్యం!

● కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో టీడీపీ కూటమి హవా

● జగన్ సొంత జిల్లా కడపలోనూ కూటమి ఆధిపత్యం

● నందికొట్కూరులో వైసీపీ విజయం.. అనంతపురంలో బీజేపీకి ఎదురుదెబ్బ

అమరావతి,నవంబర్ 3 : ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో అధికార టీడీపీ నేతృత్వంలోని కూటమి ఆధిక్యం ప్రదర్శించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో ముందంజలో నిలిచారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు పలు ప్రాంతాల్లో ఆధిక్యం కనబరిచారు. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా కడపతో పాటు ఆయన సొంత నియోజకవర్గం పులివెందులలోనూ టీడీపీ కూటమి అభ్యర్థులు పైచేయి సాధించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. **కార్పొరేషన్లలో కూటమి ఆధిక్యం** రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థులు మిగతా2లో...

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై సర్కారు దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ అంశాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అంతరాష్ట్ర సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటూ ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. **ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు సిద్ధం** బ్యారేజీ నిర్మాణం వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన నిధులను ఇరు రాష్ట్రాల ఉమ్మడి ఖాతాలో జమ చేసేందుకు కూడా సిద్ధమని తెలిపారు. ముంపునకు సంబంధించిన భూములపై మహారాష్ట్ర ప్రభుత్వం స్వయంగా సర్వే నిర్వహించినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.

అంతరాష్ట్ర సమస్యానికి ప్రాధాన్యం

తుమ్మిడిహెట్టి బ్యారేజీ విషయంలో మహారాష్ట్రతో సమన్వయం ఎంతో ముఖ్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆ రాష్ట్ర అధికారులు కోరిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని, గతంలో చేసుకున్న ఒప్పందాలు, ఇతర సాంకేతిక అంశాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. చర్చల్లో పురోగతి సాధించేలా నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టతతో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్, ఈఎన్‌సీ రమేష్‌బాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డబ్బులు జమయ్యాకే చెక్కుల పంపిణీ

● ఖేలో ఇండియా క్రీడాకారులకు ఇబ్బందులు పెట్టొద్దు.. అధికారుల సమన్వయ లోపంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్,నవంబర్ 3 : ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షలో క్రీడాశాఖ అధికారుల తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శాఖలో బాధ్యతారాహిత్యం, అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. **నిధుల బదిలీ తర్వాతే చెక్కులు** ఆర్థిక శాఖ నుంచి స్పోర్ట్స్ అథారిటీకి నిధులు బదిలీ అయిన తర్వాతే క్రీడాకారులకు చెక్కులు పంపిణీ చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఖాతాల్లో డబ్బులు లేకుండానే చెక్కులు ఇచ్చి క్రీడాకారులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని సూచించారు. నిధుల లభ్యతను నిర్ధారించుకున్న తర్వాతే చెక్కుల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. **క్రీడాకారులను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు** క్రీడాకారులు, వారి తల్లిదండ్రులను పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పడం మంచి పద్ధతి కాదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. క్రీడాకారులకు అందాల్సిన ప్రోత్సాహకాలు, ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం పెంచుకుని సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఏపీలో కూటమికే పట్టం!

(మొదటి పేజీ తరువాయి)

ఆధిక్యంలో కొనసాగారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, కడప, మచిలీపట్నం తదితర కార్పొరేషన్లలో కూటమి అభ్యర్థులు ముందంజలో నిలిచారు. విశాఖపట్నం మేయర్ అభ్యర్థిగా టీడీపీ తరఫున బరిలో ఉన్న ముక్కా శ్రావణి ఆధిక్యం సాధించారు. గుంటూరు, తిరుపతి, చిత్తూరు, మచిలీపట్నం కార్పొరేషన్లలోనూ టీడీపీ అభ్యర్థులు విజయం సాధించినట్లు ఫలితాలు వెల్లడయ్యాయి. **పులివెందులలో టీడీపీకి ఆధిక్యం** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ కూటమి ఆధిక్యం సాధించడం ఎన్నికల ఫలితాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కడప జిల్లాలోని పలు పట్టణ స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులు విజయాలు నమోదు చేశారు. అయితే నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీలో వైసీపీ విజయం సాధించింది. కొన్ని ప్రాంతాల్లో స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందారు. **మున్సిపాలిటీల్లోనూ కూటమి హవా** రాష్ట్రంలోని 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో జరిగిన ఎన్నికల లెక్కింపులోనూ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు ఆధిక్యం ప్రదర్శించారు. టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలుపొందగా, జనసేన, బీజేపీ అభ్యర్థులు కూడా పలు పట్టణాల్లో విజయాలు సాధించారు. వైసీపీ కొన్ని ప్రాంతాల్లో మాత్రమే గెలుపొందింది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని పులివెందుల, ప్రొద్దుటూరు, పుంగనూరు వంటి పట్టణాల్లో కూటమి అభ్యర్థుల విజయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. **వామపక్షాలకూ కొన్ని స్థానాలు** మరోవైపు వామపక్ష పార్టీలు కూడా కొన్ని ప్రాంతాల్లో తమ ఉనికిని చాటుకున్నాయి. గత ఎన్నికల్లో విశాఖపట్నం, విజయవాడ కార్పొరేషన్లలో గెలుచుకున్న ఒక్కో కార్పొరేటర్ స్థానాన్ని సీపీఐ(ఎం) నిలబెట్టుకుంది. మరికొన్ని మున్సిపాలిటీల్లో వార్డు సభ్యుల స్థానాలను సాధించింది. మొత్తంగా పట్టణ ప్రాంతాల్లో జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. అధికార కూటమి, ప్రధాన ప్రతి పక్ష వైసీపీ మధ్య జరిగిన పోటీలో పలు కీలక ప్రాంతా ల్లో కూటమి ఆధిక్యం సాధించింది. మిగిలిన స్థానాల లెక్కింపు, తుది ఫలితాలతో పూర్తి రాజకీయ చిత్రం స్పష్టమైంది.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

హైదరాబాద్,నవంబర్ 3 :

రాష్ట్రంలో గుడిసెలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని బీసీ సంక్షేమ, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నాంపల్లిలోని గృహకల్ప కార్యాలయంలో గోషామహల్, చాంద్రాయణగుట్ట, ఎల్బీనగర్, ముషీరాబాద్ నియోజకవర్గాల లబ్ధిదారుల ఎంపికకు కంప్యూటరైజ్డ్ ఈ-లాటరీ నిర్వహించారు. ఎంపికైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. **నియోజకవర్గానికి 5,500 ఇళ్లు** ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు విడతల్లో కలిపి 5,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. తొలి విడతలో 3,500, రెండో విడతలో 2,000 ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. మొదటి విడత పనులు చాలావరకు పూర్తయ్యాయని, నిర్మాణ పనుల పురోగతిని బట్టి దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. సొంత స్థలం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తూ ఎల్-1 కేటగిరీలో సుమారు 2 వేల మందికి త్వరలో ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. **ఉపాధికి దగ్గరగా నివాసాలు** హైదరాబాద్‌లో స్థలాల కొరత ఉన్నప్పటికీ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు విలువైన ప్రభుత్వ భూములను వినియోగిస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ, పోలీసు శాఖలకు చెందిన భూములోనూ ఇందిరమ్మ ఇండ్ల టవర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణానికి అనువైన భూములను సేకరిస్తున్నామని, వచ్చే బోనాల నాటికి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసేలా పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు.

పాత ఓటర్లకు ఈసీ ఊరట

- జాబితాలో పేరు లేకున్నా ఫారం-6తో మళ్లీ నమోదు చేసుకోవచ్చు



హైదరాబాద్,నవంబర్ 3 :

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు గల్లంతైన పాత ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం ఊరటనిచ్చింది. గతంలో ఓటరుగా నమోదై ఉండి, ప్రస్తుతం జాబితాలో పేరు కనిపించని వారు తిరిగి ఓటు హక్కు కోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేసింది.

గతంలో ఓటరుగా ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తు చేయడం తప్పుడు ప్రకటన కిందకు రాదని తెలిపింది. ఫారం-6లోని 'మొదటిసారి ఓటు నమోదు' అనే ప్రకటనపై పాత ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ కారణంతో వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకోవద్దని ఎన్నికల నమోదు అధికారులకు సూచించింది. అయితే దరఖాస్తుదారులు మరో పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటికే ఓటరుగా నమోదై ఉండకూడదని స్పష్టం చేసింది. ఢిల్లీ హైకోర్టులో ఈ అంశంపై జరిగిన విచారణ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సూచనలను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులకు పంపించింది. స్థానిక భాషల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. దీంతో ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన పాత ఓటర్లు తిరిగి నమోదు చేసుకునేందుకు అవకాశం కలిగింది.

ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. పాలకులు సృష్టించిన కరువు!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, పాలకులు తెచ్చిన కరువని వ్యాఖ్యానించారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో ప్రముఖ కవి మల్లావరుల సదాశివుడు స్మారక పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ పలువురు సాహితీవేత్తలను సత్కరించి పురస్కారాలు అందజేశారు. 2024-25 సంవత్సరానికి చెమన్‌సింగ్, 2025-26 సంవత్సరానికి సంగిశెట్టి శ్రీనివాస్‌కు స్మారక పురస్కారాలు ప్రదానం చేశారు. సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో సేవలందించిన తిరునగరి దేవకిదేవి, కవ్వంపల్లి స్వామిని సన్మానించారు. కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణకు ఈ ఏడాది ఏడున్నర నెలల్లో గోదావరి నది ద్వారా 750 టీఎంసీలు, కృష్ణా నది ద్వారా 258 టీఎంసీల నీరు వచ్చిందని తెలిపారు. మొత్తం వెయ్యి టీఎంసీలకు పైగా నీరు అందుబాటులోకి వచ్చినప్పటికీ, వాటిని సమర్థంగా వినియోగించుకోలేకపోవడం బాధాకరమన్నారు. వందల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిపోతున్నా రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై అక్కసుతోనే గత ప్రభుత్వం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులను పక్కనపెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. గోదావరి జలాలను తెలంగాణ పొలాలకు మళ్లించి రైతులకు సాగునీరు అందించడమే కవి మల్లావరుల సదాశివుడికి అందించే నిజమైన నివాళి అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోలేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు వరకు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ నెల 25న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదే రోజు నుంచి డిసెంబర్ 10 వరకు ఓటరు నమోదు దరఖాస్తులపై అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తామని వెల్లడించారు.

శాసనమండలి ప్రాంగణం అభివృద్ధికి కార్యాచరణ

హైదరాబాద్,నవంబర్ 3 : రాష్ట్ర శాసనమండలి ప్రాంగణంలో చేపట్టనున్న అభివృద్ధి, సుందరీకరణ పనుల ప్రతిపాదనలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పరిశీలించారు. మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలాతో కలిసి ప్రాంగణాన్ని సందర్శించి ప్రతిపాదిత పనులపై అధికారులతో సమీక్షించారు. శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, వైస్ చైర్మన్, డిప్యూటీ స్పీకర్లతోపాటు ఉభయ సభల కార్యదర్శుల నివాస భవనాల నిర్మాణ ప్రతిపాదనలపై వివరాలు తెలుసుకున్నారు. అనుబంధ భవనం, పరిపాలనా భవనం, శాసనసభా పక్ష కార్యాలయాలు, విశ్రాంతి భవనం, క్రీడా మైదానం, పార్కింగ్ సౌకర్యాల అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించారు. **పచ్చదనానికి విఘాతం కలగొద్దు** శాసనసభ ప్రాంగణ విస్తరణ కోసం పర్యాటక శాఖకు చెందిన భూమితోపాటు డీజీపీ కార్యాలయానికి చెందిన కొంత భూమిని బదిలీ చేసే అంశంపై చర్చించారు. అభివృద్ధి పనుల సందర్భంగా పర్యావరణానికి హాని కలగకుండా, ఇప్పటికే ఉన్న పచ్చదనాన్ని పరిరక్షించాలని సంజయ్ జాజు అధికారులకు సూచించారు. పర్యావరణహిత, సుస్థిర అభివృద్ధి విధానాలతో ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణ సంపద దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం మాత్రం రైతులు పండించిన పంటకు బోనస్ అందించి అండగా నిలిచిందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. **ప్రతి భూమికి భరోసా కల్పిస్తాం** రాష్ట్రంలో అర్హులైన పేదలకు 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు అందించామని మంత్రి తెలిపారు. సుమారు 120 ఏళ్ల క్రితం జరిగిన భూసర్వేల కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా భూముల సమగ్ర సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో భూసర్వే నిర్వహించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు. సర్వే అనంతరం మ్యాపులతో కూడిన భూధార్ అందించి భూయజమానులకు భరోసా కల్పిస్తామని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పొంగులేటి పేర్కొన్నారు.

సైబర్ నేర ముఠాలపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్, ఐ4సీ సీఈవో రాజేష్ కుమార్ పాల్గొన్నారు. **నేరం జరగకముందే అడ్డుకోవాలి** సైబర్ నేరాలు వ్యవస్థీకృత పరిశ్రమగా మారాయని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. నేరం జరిగిన తర్వాత డబ్బు తిరిగి రాబట్టడం కంటే, ముందుగానే మోసాలను అడ్డుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేరగాళ్లకు బాధితులను చేరుకునే మార్గాలు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు అందకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 202425లో దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24 శాతం పెరగగా, తెలంగాణలో 3 శాతం తగ్గాయని తెలిపారు. రాష్ట్రంలో సైబర్ మోసాల వల్ల జరిగిన ఆర్థిక నష్టాలు 20 శాతం తగ్గినట్లు వెల్లడించారు. **బహుళ రాష్ట్రాల సమన్వయంతో దర్యాప్తు** సైబర్ నేరగాళ్లు రాష్ట్రాల సరిహద్దులు దాటి ఒకే నెట్‌వర్క్‌గా పనిచేస్తున్నారని శిఖా గోయల్ తెలిపారు. నేరాల సూత్రధారులు, ఆర్థిక సహాయకులను గుర్తించేందుకు కేసుల వారీ దర్యాప్తు విధానానికి బదులుగా నిఘా ఆధారిత సమన్వయ దర్యాప్తు అవసరమని పేర్కొన్నారు. అనుమానాస్పద లావాదేవీలను నిలిపివేసేలా బ్యాంకులకు మార్గదర్శకాలు, ఏకీకృత దర్యాప్తు వేదిక, దేశవ్యాప్త ప్రత్యేక ఆపరేషన్లపై సమావేశంలో చర్చించారు. మహిళలు, చిన్నారులపై ఆన్‌లైన్ నేరాలు, కృత్రిమ మేధ వినియోగం, మ్యూల్ బ్యాంకు ఖాతాల ద్వారా జరిగే మోసాల నియంత్రణపైనా అధికారులు చర్చించారు. సమావేశంలో రూపొందించిన సిఫార్సులను అన్ని రాష్ట్రాలు, సంబంధిత సంస్థలకు పంపించి తదుపరి చర్యలు చేపట్టనున్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని లేదా cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 2న ఢిల్లీలోని భారత్ మండపంలో Bharat Renewable Energy Summit & Expo 2026 ను ప్రారంభించారు.






న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 2న ఢిల్లీలోని భారత్ మండపంలో Bharat Renewable Energy Summit & Expo 2026 ను ప్రారంభించారు.
ఈ నాలుగు రోజుల సదస్సు నవంబర్ 5 వరకు కొనసాగుతుంది.
మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు
మరో 500 GW గ్రీన్ ఎనర్జీ లక్ష్యం
భారత్ రాబోయే 10--11 సంవత్సరాల్లో అదనంగా 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందని మోదీ ప్రకటించారు.
సోలార్ విద్యుత్‌తో కోటి ఇళ్లు
పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా కోటి ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించాలనే లక్ష్యం.
ఇప్పటికే 65 లక్షలకు పైగా కుటుంబాలు ఈ పథకంలో చేరాయి.
విద్యుత్ బిల్లులు తగ్గించుకునే అవకాశం కలుగుతోంది.
గ్రీన్ హైడ్రోజన్‌పై ప్రత్యేక దృష్టి
2030 నాటికి ఏడాదికి 50 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. రవాణా రంగంలో కూడా గ్రీన్ హైడ్రోజన్ వినియోగాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.
సోలార్ ప్యానెల్ తయారీలో భారత్ పురోగతి
పదేళ్ల క్రితం సోలార్ మాడ్యూల్ తయారీ సామర్థ్యం సుమారు 2 +జి.
ప్రస్తుతం 200 GWకు పైగా.
సోలార్ సెల్ తయారీ సామర్థ్యం సుమారు 40 +జికు చేరింది.
అంతర్జాతీయ పెట్టుబడులకు ఆహ్వానం
రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో గత పదేళ్లలో రూ. 15 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని మోదీ తెలిపారు. ఈ దశాబ్దం చివరి నాటికి పెట్టుబడి అవకాశాలు రూ. 20 లక్షల కోట్లకు మించవచ్చని పేర్కొన్నారు.
ఆఫ్రికా దేశాలకు రూ. 1,894 కోట్ల సోలార్ ప్రతిపాదన
ఆఫ్రికా దేశాల్లో సౌర విద్యుత్ అభివృద్ధికి 200 మిలియన్ డాలర్ల ఆఫ్రికా సోలార్ ఫెసిలిటీ ప్రతిపాదనను మోదీ ప్రస్తావించారు.

నగరాల్లో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం.. జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న నిపుణులు..



ముంబై నగరంలో వాయు కాలుష్యం తీవ్రత ఇటీవల పెరిగి, ఢిల్లీ స్థాయిలను కూడా దాటడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ముంబైలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 322కు చేరింది. ఇది అత్యంత అధ్వాన్నమైన గాలి నాణ్యత విభాగంలోకి వస్తుంది. అదే సమయంలో ఢిల్లీలో ఏక్యూఐ 176గా నమోదైంది. సముద్ర తీర ప్రాంతంలో ఉండడం, సముద్రపు గాలులు వీయడం వల్ల ముంబైలో కాలుష్యం తక్కువగా ఉంటుందనే అభిప్రాయం ఉన్నప్పటికీ, తాజా పరిస్థితులు ఆ అంచనాలను మార్చుతున్నాయి. వర్షాకాలం ముగిసిన తర్వాత వాతావరణం పొడిగా మారడం, నిర్మాణ పనులు, రోడ్లపై దుమ్ము, గాలుల వేగం తగ్గడం వంటి కారణాలతో కాలుష్య కారకాలు గాలిలోనే పేరుకుపోతున్నాయి. కలుషిత గాలిని పీల్చడం వల్ల ఆస్తమా తీవ్రత పెరగడం, గుండె, ఊపిరితిత్తుల సమస్యలు అధికమవడం వంటి ఆరోగ్య ప్రమాదాలు ఉన్నాయి.కారణాలు ఏమిటి..ముంబైలో కాలుష్యం పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. నిర్మాణ పనులు, భవనాల కూల్చివేతలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము వల్ల గాలిలో సూక్ష్మ ధూళికణాలు పెరుగుతున్నాయి. వాహనాల రద్దీ, పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి వెలువడే పొగ, పరిశ్రమల నుంచి విడుదలయ్యే కాలుష్య ఉద్గారాలు కూడా గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. బాణసంచా కాల్చడం, చెత్తను బహిరంగంగా తగులబెట్టడం వల్ల హానికరమైన పొగ, ధూళికణాలు గాలిలో కలుస్తున్నాయి. గాలుల వేగం తగ్గినప్పుడు కాలుష్య కారకాలు భూమికి దగ్గరగా నిలిచిపోతాయి. వర్షాకాలం తర్వాత పొడి వాతావరణం కారణంగా దుమ్ము ఎక్కువసేపు గాలిలో తేలియాడుతుంది. ఎల్‌నినో ప్రభావంతో గాలుల వేగం, కాలుష్య కారకాల వ్యాప్తిలో మార్పులు వచ్చి పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఒక్కో కారణం ఎంతవరకు ప్రభావం చూపుతోందో తెలుసుకోవడానికి మరింత పరిశీలన అవసరం.ఎలాంటి అనారోగ్యాలు వస్తాయి..వాయు కాలుష్యంలో ప్రధానంగా పీఎం 2.5 వంటి అతి సూక్ష్మ ధూళికణాలు ప్రమాదకరమైనవి. ఇవి ఊపిరితిత్తుల్లోకి లోతుగా చొచ్చుకుపోవడంతోపాటు, కొన్ని సందర్భాల్లో రక్తప్రవాహంలోకి కూడా చేరుతాయి. కలుషిత గాలిని పీల్చడం వల్ల దగ్గు, గొంతులో మంట, పిల్లికూతలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. ఆస్తమా ఉన్నవారిలో సమస్యలు తీవ్రమవుతాయి. గుండెపై ఒత్తిడి పెరిగి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం కూడా అధికమవుతుంది. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, గుండె లేదా ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడేవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలో ఉండడంతో కాలుష్యం ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలం కలుషిత గాలికి గురికావడం వల్ల దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.
జాగ్రత్తలు తప్పనిసరి..కాలుష్యం ఎక్కువగా ఉన్న రోజుల్లో బయటకు వెళ్లే ముందు స్థానిక గాలి నాణ్యత సూచీని పరిశీలించాలి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ లేదా సమీర్ యాప్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉన్నప్పుడు బయట పరుగెత్తడం, సైక్లింగ్, కఠినమైన వ్యాయామాలు చేయడం తగ్గించి, వీలైతే ఇంట్లోనే వ్యాయామం చేయాలి. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే సరిగ్గా అమర్చుకున్న ఎన్95 లేదా దానికి సమానమైన రక్షణ మాస్క్ ధరించాలి. కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు కిటికీలు, తలుపులు మూసి ఉంచడం, అవసరమైతే హెచ్‌ఈపీఏ ఫిల్టర్ ఉన్న గాలి శుద్ధి పరికరాన్ని ఉపయోగించడం మంచిది. ఇంట్లో పొగ, ధూపం, కొవ్వొత్తుల వినియోగాన్ని తగ్గించాలి. పిల్లలు, వృద్ధులు బయట ఎక్కువసేపు గడపకుండా చూడాలి. ఆస్తమా ఉన్నవారు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. తీవ్రమైన శ్వాస ఇబ్బంది, ఛాతీ నొప్పి, పెదవులు నీలం రంగులోకి మారడం, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. వ్యక్తిగత జాగ్రత్తలతోపాటు నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణ, బహిరంగంగా చెత్త తగులబెట్టడంపై చర్యలు, పరిశ్రమల కాలుష్య నియంత్రణ, స్వచ్ఛమైన రవాణా వ్యవస్థ వంటి చర్యలు కూడా అవసరం. స్వచ్ఛమైన గాలి పర్యావరణానికే కాదు, ప్రజల ఆరోగ్యానికి కూడా అత్యంత కీలకం.

మూడు మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం

నేటి చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా పరిధిలో ఉన్న మూడు మండలాలను కరువు మండలాలుగా గుర్తించాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.ఎల్ నినో ప్రభావంతో సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, కరువు పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మూడు మండలాలను కూడా కరువు మండలాలుగా గుర్తించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు



సరిగా కురవకపోవడంతో ఆయా మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశం ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు.
హుస్నాబాద్ నియోజకవర్గంలోని మొత్తం ఏడు మండలాల్లో ఇప్పటికే రెండు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించారని, మిగిలిన ఐదు మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ముఖ్యమంత్రిని కోరారు.తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తమ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఆయా మండలాలు, గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.ప్రజలు, రైతుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరువు మండలాలుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

ఒక విజన్ ఉన్న నాయకుడిని ఓడిస్తే - ఊరు ఏమవుతుంది? - కొత్తగూడెం ప్రజలకు ఒక కనువిప్పు కథ!

ఇది ఏదో ఒక నియోజకవర్గ కథ కాదు... ఇది మన కొత్తగూడెం లాంటి ప్రతి ఊరి కథ!
2014 నుంచి 2018 వరకు...

మన ఊరికి ఒక ఎమ్మెల్యే వచ్చారు. ఒక పెద్ద కుటుంబం నుంచి వచ్చారు. తండ్రి ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం – కొడుకులో విజన్ గా మారింది.
ఆయన ఏం చేశారు?
– ప్రజల ఆధీనంలో ఉండాల్సిన – ప్రభుత్వ భూములు – ఎక్కడెక్కడ ఆక్రమణకు గురవుతున్నాయో గుర్తించారు – బోర్డులు పెట్టారు – “ఇది ప్రభుత్వ భూమి” అని!
– ఆ భూముల్లో ప్రభుత్వ కార్యాలయాలు కట్టించారు – ప్రజల సొమ్ము – ప్రజలకే చెందాలని!
– రియల్ ఎస్టేట్ పేరుతో – పేదల భూములు లాక్కునే మాఫియాను – అడ్డుకున్నారు!
– పేదల బియ్యాన్ని – బ్లాక్ లో అమ్ముకునే – బియ్యం మాఫియా మెడలు వంచారు!
ఇవి మంచి పనులే కదా?
కానీ – ఈ ఊర్లో ఒక సామెత ఉంది – “మంచి చేసేవాడికి – శత్రువులు ఎక్కువ!”
ఆయన తీసుకున్న కఠిన నిర్ణయాల వల్ల – ఎవరి – అక్రమ వ్యాపారాలు – దెబ్బతిన్నాయో – వారందరూ – ఒక్కటయ్యారు!
రియల్ ఎస్టేట్ పేరుతో – ఊరిని రాజకీయ సిండికేట్ తో – ఊరిని నడిపే వారు...
బినామీ పేర్లతో – వ్యాపారాలు చేసేవారు...
లో-సుకులతో – కూడిన వ్యాపారాలు చేసేవారు...
వీళ్ళందరూ – ఒక్కటై – “ఈయన ఉంటే – మన దందాలు సాగవు” – అని – 2018లో – ఆయన్ని ఓడించారు! 2023లో – స్వతంత్రంగా వచ్చినా – మళ్ళీ – అదే – మాఫియా – అంతా – కలిసి – అడ్డుకున్నారు!
ఓడించిన తర్వాత – ఏం జరిగింది?
ఈరోజు – ఆ – మాఫియా – మనుషులు – రాజకీయ ముసుగు తొడుక్కొని ఎవరి పడితే వారి ముందు సామాన్య ప్రజల ముందు “పలానా వ్యక్తినే నేను ఓడించాను ఊరి నుంచి తరిమేశాం! ఈ



ఊరిని శాసించేది మేమే! ఆయననే ఈ ఊరు నుంచి పంపించాం. ఇంకా మిగతావాళ్లు మా ముందు ఎంత అని అహంకార మాటలు మాట్లాడుతూ విర్రవీగుతున్నారు రాజకీయ ముసుగు తొడుక్కొని అక్రమ వ్యాపారాలు చేసే కొందరు..
వాళ్ళు చెప్పుకునేది – గొప్పతనం – అనుకుంటున్నారు – కానీ – ప్రజలు – గమనిస్తున్నారు!
వాళ్ళు – చేసేది – ఏంటి? అక్రమ వ్యాపారం!లికదా?లి
పెద్ద సత్యహరిచంద్రుడి లెక్క బిల్డప్పు..
అసలు ప్రశ్న ఇదే – ప్రజలారా ఆలోచించండి!
– ప్రభుత్వ భూమిని కాపాడిన వాడు – గొప్పవాడా? – ఆ భూమిని – ప్లాట్లు – చేసి – అమ్ముకునే – వాడు – గొప్పవాడా?
– పేదల బియ్యం – దొంగతనాన్ని – ఆపిన – వాడు – గొప్పవాడా? – ఆ బియ్యాన్ని – బ్లాక్ లో – అమ్ముకుని – కోట్లు – వెనకేసుకునే – వాడు – గొప్పవాడా?
– ఒక పెద్ద కుటుంబం నుంచి వచ్చి – ఊరికి – ఏదైనా – చేయాలనే – విజన్ – ఉన్న – నాయకుడిని – విమర్శించే – అర్హత – అక్రమ – వ్యాపారాలు – చేసే – వారికి – ఉందా?
ఒక విజన్ ఉన్న నాయకుడిని – ఓడించడం – చాలా – ఈజీ!



నలుగురు కలిసి – డబ్బులు పంచి – చెడు ప్రచారం చేస్తే – ఓడిపోతాడు! కానీ – ఆ తర్వాత – ఊరు – ఏమవుతుంది?
ప్రభుత్వ భూములు – మళ్ళీ – మాఫియా చేతుల్లోకి – వెళ్తాయి!
అక్రమ లేఅవుట్లు – వస్తాయి! బియ్యం మాఫియా – మళ్ళీ – మొదలవుతుంది!
ఈరోజు – ఆయన్ని – “ఊరి నుంచి తరిమేశాం” – అని – చెప్పుకునే – వారు – రేపు – ఆ – భగవంతుడి – దగ్గర – ఏం – సమాధానం – చెబుతారు?
ప్రజలారా – కళ్ళు తెరవండి! ఎవరు – మంచి – చేస్తారో – ఎవరు – మన – ఊరిని – దోచుకుంటారో – గమనించండి!
ఓడిపోయిన ఆ నాయకుడిని లక్ష్యంగా చేసుకొని ఇంకా చెడుగా – మాట్లాడే – ప్రతి – మాట – వెనుక – ఒక – అక్రమ – వ్యాపారం – దాగి – ఉందని – తెలుసుకోండి!
నాయకుడిని – ఓడించవచ్చు – కానీ – నిజాన్ని – ఓడించలేరు!

శ్రీజ ఇండస్ట్రీస్‌లో బియ్యం అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి -- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నేటి చర్చ : కొత్తగూడెం , తేదీ:3 నవంబర్, భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. 175 మెట్రిక్ టన్నుల బియ్యంలో సుమారు 42 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించి, దాదాపు రూ. 6.90 కోట్ల ప్రజాధనానికి సంబంధించిన అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. శ్రీజ ఇండస్ట్రీస్ అధినేత ఆళ్ల మురళీకృష్ణ ఈ వ్యవహారంలో బాధ్యత వహించాలని, ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఇదే జిల్లాకు చెందిన ఒక మంత్రికి ముఖ్య అనుచరుడిగా చెప్పబడుతున్న వ్యక్తి ప్రజలకు చేరవలసిన బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించినట్లు ఆరోపణలు రావడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఈ వ్యవహారంపై పోలీసులను వివరణ కోరగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారని,అయితే ఎఫ్ఐఆర్ కాపీలు సైతం అందించలేని పరిస్థితి నెలకొనడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు.అధికార పార్టీ ఒత్తిళ్లకు పోలీసు వ్యవస్థ తలొగ్గుతోందా? మూడు రోజులైనా చర్యలు తీసుకోకుండా ఎవరి అనుమతి కోసం ఎదురుచూస్తున్నారని ప్రశ్నించారు.కేవలం 2025--2026 ఆర్థిక సంవత్సరంలోనే ప్రజలకు చేరవలసిన, ప్రభుత్వం తిరిగి పొందవలసిన బియ్యాన్ని పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించినట్లు ఆరోపణలు రావడం అత్యంత తీవ్రమైన విషయమని పేర్కొన్నారు.ప్రజాపక్షమని, ప్రజల కోసమే తమ పాలన అని చెప్పుకునే స్థానిక సీపీఐ ఎమ్మెల్యే మరియు సీపీఐ



జిల్లా కార్యదర్శి ఈ స్థాయిలో అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటికీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు ఈ వ్యవహారంపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ అక్రమాలపై సంబంధిత వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకొని నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, నిబంధనల ప్రకారం 25 శాతం పెనాల్టీతో సహా ప్రజాధనాన్ని పూర్తిస్థాయిలో రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ సంపాదనతో కూడబెట్టిన ఆస్తులను చట్ట ప్రకారం జప్తు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా సివిల్ సప్లై శాఖ అధికారులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తూ, రైస్ మిల్లుల తనిఖీలను నిర్లక్ష్యం చేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు అండగా నిలుస్తున్నారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మరియు సీబీఐ ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.సీబీఐ విచారణ జరిగితే ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న వ్యక్తుల ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల వివరాలు, అలాగే వారికి అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నాయకుల పాత్రపై కూడా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి సంబంధించిన ఆరోపణలపైనా నిష్పక్షపాతంగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు.అలాగే తన కనుసన్నల్లో పనిచేయని అధికారులను మానసికంగా వేధించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని, ఈ అంశాలపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు. చివరిగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ: ప్రజాధనం దుర్వినియోగం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకూడదని, బియ్యం అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల సొమ్మును తిరిగి రికవరీ చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాకేష్ బాబు, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంగీలాల్ నాయక్, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సాయి శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోల హరీష్, పొదిల్ల శ్రీనివాస్, సబ్బాని రాజేష్ తదితర బీజేపీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్కన్నపేట్, మండలాన్ని కరువు ప్రాంతంగా గుర్తించాలి

మంద పవన్ సిపిఐ. జిల్లా కార్యదర్శి

నేటి చర్చ :- హుస్నాబాద్/ అక్కన్నపేట్: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి. గౌరవెల్లి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలిమంద పవన్, సీపీఐ. కార్యదర్శి. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలం కుందన్‌వానిపల్లిలో ఎండిపోయిన వరి పంటలను ఈ రోజు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ గారు సీపీఐ బృందంతో కలిసి పరిశీలించారు. పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరారు.రైతులకు తక్షణ పంట నష్టపరిహారం అందించి, అక్కన్నపేట్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, గౌరవెల్లి ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బొడిగేపల్లి గ్రామాన్ని కూడా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోహెడ కొమురయ్య, జేరిపోతుల జనార్ధన్, మంద శ్రీనివాస్, కొమ్ముల భాస్కర్, సిపిఐ. నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.




హైదరాబాద్ శివార్లలో అక్రమ బోర్లను టార్గెట్ చేసిన హైడ్రా

హైదరాబాద్: అక్రమ బోర్లపై హైడ్రా ప్రత్యేక దృష్టి సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో 7 బోర్లు, 6 వాటర్ సంపుల ధ్వంసం అనుమతులు లేని భూగర్భ జలాల వాణిజ్య వినియోగంపై ఉక్కుపాదం ట్యాంకర్ల వేగానికి చెక్ పడటంతో హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు హైదరాబాద్, దాని శివారు ప్రాంతాల్లో అక్రమంగా భూగర్భ జలాలను తోడేస్తూ సాగిస్తున్న నీటి వ్యాపారంపై హైడ్రా (ఉక్కుపాదం మోపుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేసి, నీటిని ట్యాంకర్ల ద్వారా అమ్ముకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం భారీ ఆపరేషన్ చేపట్టింది.ఈ ఆపరేషన్‌లో భాగంగా తెల్లాపూర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో 7 అక్రమ బోర్‌వెల్‌లను పైపులతో సహా తొలగించి, వాటిని పూర్తిగా పూడ్చివేసింది.



అలాగే, నీటి నిల్వ కోసం నిర్మించిన 6 భారీ వాటర్ సంపులను కూడా అధికారులు ధ్వంసం చేశారు. నీటి రవాణాకు ఉపయోగిస్తున్న ట్యాంకర్లను సీజ్ చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేశారు.భూగర్భ జలాలు అడుగంటిపోకుండా కాపాడటంతో పాటు, స్థానిక ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా చూసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత కొంతకాలంగా నీటి ట్యాంకర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, తమ ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల వాసులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో హైడ్రా ఈ చర్యలకు ఉపక్రమించింది. హైడ్రా తీసుకుంటున్న చర్యలతో తమకు ప్రాణభయం తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల సమీపంలో జరుగుతున్న అక్రమ నీటి దందాను పూర్తిగా అరికట్టాలని వారు కోరుతున్నారు. అనుమతులు లేని బోర్లపై నిఘా కొనసాగిస్తామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలి: ఎమ్మెల్యే కూనంనేని



ఖమ్మం, నవంబర్ 3: జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలని.. కరువు ప్రభావిత ప్రాంతాలకు వెంటనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలకు, బీడు భూములకు పంట నష్టపరిహారం అందించాలని కోరారు. వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి తదితర పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.10 వేల కరువు భత్యం అందించాలని, రేషన్ బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు సమస్యపై దృష్టి సారించకుండా ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటున్నాయని కూనంనేని విమర్శించారు. రైతులు పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రానికి రూ.25 వేల కోట్ల కరువు సహాయ నిధిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు భగం హేమంతరావు, జిల్లా నాయకులు దొండపాటి రమేష్, ఎర్రబాబు పాల్గొన్నారు.

తెలంగాణలో భయానకమైన పరిస్థితులు ఉన్నాయి

హైదరాబాద్:



తెలంగాణలో భయానకమైన పరిస్థితులు ఉన్నాయి. నీళ్లపై ఆధారపడిన పరిశ్రమలు మూతపడే పరిస్థితి వచ్చింది. ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కరువును ఎదుర్కోవడంలో ఏపీ ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించింది. 750 టీఎంసీల గోదావరి నీళ్లు, 50 టీఎంసీల కృష్ణా నీళ్లు ఏపీకి తీసుకెళ్లారన్నారు. అమిత్ షా,రేవంత్ రెడ్డి ఇద్దరూ పోటీ పడి విమర్శలు చేసుకున్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి ధర్నా,హైదరాబాద్ కు వచ్చి అమిత్ షా పాదయాత్రతో తెలంగాణకు ఏం ఒరిగిందని ప్రశ్నించారు.కాంగ్రెస్,బీజేపీ రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయి అని మండిపడ్డారు. అమిత్ షా హైదరాబాద్ కు వచ్చి గుడికి వెళ్లారు. పాదయాత్ర చేశారు. సభలో మాట్లాడి ఢిల్లీకి వెళ్లిపోయారు. తెలంగాణలో కరువుపై అమిత్ షా ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎందుకు కరువుపై అమిత్ షా కు చెప్పలేదన్నారు. దేశాన్ని మోదీ, అమిత్ షా ఇద్దరు పాలిస్తున్నారు. దేశంలో డి ఫాక్టో పీఎం అమిత్ షా అని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణను లూటీ చేస్తున్నారు. వేల కోట్లు దండుకుంటున్న రేవంత్ రెడ్డిని మోదీ, అమిత్ షా ఎందుకు కాపాడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మరో హిమంత బిశ్వ శర్మ లా మోదీ, అమిత్ షా కు కనిపిస్తున్నారు. రేవంత్ రెడ్డి పైన మోదీ, అమిత్ షా కు ప్రత్యేకమైన ప్రేమ ఉందని పేర్కొన్నారు. కేంద్రం 20 వేల కోట్లు ఇవ్వాలని ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఎందుకు చిన్న ధర్నా చేయలేదని సూటి ప్రశ్నించారు.రేవంత్ రెడ్డిపై ఇప్పటికీ కేసు ఉందని గుర్తు చేశారు. డీజీపీ రాష్ట్రంలో అనుముల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు పాల్వాయి స్రవంతి ,కె .కిషోర్ గౌడ్ ఉన్నారు.

పత్తికి ఎల్‌నినో ఎఫెక్ట్ తగ్గిన దిగుబడి.. పెరిగిన ఖర్చులు

వరంగల్: ఎల్‌నినో ఎఫెక్టుతో ఈ సంవత్సరం పత్తి ది గుబడి తగ్గింది. సాగు ఖర్చు విపరీతంగా పెరిగింది. మద్దతు ధర మాత్రం రూ.8500ల నుంచి రూ.9160 ల వద్దే కొట్టుమిట్టాడుతోంది. దీంతో రైతులు పత్తి అమ్మడానికి వెనుకంజ వేస్తున్నారు. గిట్టుబాటు ధర క్వింటాకు రూ.12వేలు కావాలని కోరుతున్నారు. అదే విషయాన్ని రైతు సంఘాలు సైతం ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి క్వింటాకు రూ.12 వేలు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయి. సీసీఐ చేత పత్తి కమర్షియల్ కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ఎల్‌నీనో ఎఫెక్టుతో వర్షాలు సకాలంలో కురువక, నీటి వసరులు అందుబా టులో లేక పంటల దిగుబడి చాల వరకు తగ్గిపోయింది. ముఖ్యంగా పత్తి ఎకరానికి 10-12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం 5- 7 క్వింటా ళ్లకు పడిపోయింది. మరోవైపు సాగు ఖర్చులు ఎక రానికి రూ.50 వేల వరకు పెరగడంతో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది.



పెట్టిన పెట్టిన పెట్టుబడికి, చేసిన కష్టానికి నష్టం రాకుండా ఉండాలంటే రూ.12 వేలు మద్దతు ధర ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.ఈ సీజన్‌లో పత్తి దిగుబడి తక్కువగా రావడం.. మార్కెట్లలో ధరలు తగ్గడంతో రైతులు మంచి ధర వచ్చినప్పుడే అమ్ముకుందామని ఎదురు చూస్తున్నా రు. ఫలితంగా దాదాపుగా అన్ని మార్కెట్లలో పత్తి అమ్మకాలు తగ్గిపోయాయి.గిట్టుబాటు ధర కోసం ఎదురు చూపులుతొందరపడి పంటను అమ్ముకుంటే నష్టమే తప్ప లాభం లేదని గ్రహించిన రైతులు గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నారు. తప్పనిసరి అయితే బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సీసీఐ చేత కమర్షియల్ కొనుగోళ్లు చేపట్టాలని, రూ.12 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం రూ.1000లు బోనస్ ప్రకటించాలి..సదానందం, రైతు, గీసుగొండ మండలంరైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటకు మద్దతు ధర లభించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తనవంతు సహకారంగా క్వింటాకు వెయ్యి రూపాయల చొప్పున బోనస్ అందించి ఆదుకోవాలి. అప్పుడే రైతులకు నష్టాలు తగ్గి పంట సాగుకు ముందుకు వస్తారు.పత్తికి 12 వేలు ఇవ్వాల్సిందే..మంద సంజీవ, రైతు, చెన్నారం, వర్ధన్నపేటప్రస్తుత కరువు పరిస్థితు ల్లో పంట దిగుబడి తగ్గింది. పెట్టుబడి పెరిగింది. ఈ నేపథ్యంలో రైతుకు నష్టం వాటిల్లకుండా ఉండాలంటే పత్తికి క్వింటాకు రూ.12 వేలు ఇవ్వాల్సిందే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ప్యాకేజీ కింద తీసుకుని పత్తి రైతులను ఆదుకోవాలి.

వారిని సస్పెండ్ చేయవద్దు.. మంత్రి శ్రీధర్‌బాబుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చురకలు!

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. పెద్దపల్లి జిల్లా రాజకీయాల్లో మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మధ్య విభేదాలు తాజాగా తెరపైకి వచ్చాయి. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన రాహుల్ గాంధీ సభకు హాజరుకాని ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావులపై సస్పెన్షన్ వేటు వేయొద్దంటూ మంత్రి శ్రీధర్‌బాబుకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ వ్యంగ్యంగా లేఖ రాయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గతంలో పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు నేతలను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఇప్పుడు సభకు రాని నేతలపైనా అదే చర్య తీసుకోవద్దంటూ ఆయన చురకలు అంటించారు.నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన భారీ సభకు



పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే ఈ సభకు ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావుతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు కూడా హాజరుకాలేదనే అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ రాసిన లేఖ పార్టీలో చర్చకు దారితీసింది. గతంలో కాకా ట్రస్టు ఆధ్వర్యంలో ఓ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు ఓ మహిళా ప్రజాప్రతినిధి తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలపై సస్పెన్షన్ వేటు వేసిన విషయాన్ని వంశీకృష్ణ తన లేఖలో ప్రస్తావించారు. పిల్లలకు మంచి పని చేసినందుకే వారిపై చర్యలు తీసుకున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. అదే తరహాలో ఢిల్లీలో రాహుల్ గాంధీ నిర్వహించిన సభకు హాజరుకాని శ్రీధర్‌బాబు, మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావులను కూడా సస్పెండ్ చేయాలని కోరాలా? అంటూ చురకలు అంటించారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ, నాయకుల బాధ్యతలు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. సభకు హాజరుకాని నేతలపై చర్యలు తీసుకోవాలనే వాదనను వ్యంగ్యంగా ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్‌బాబుకు రాసిన ఈ లేఖ ద్వారా పార్టీలోని అంతర్గత పరిస్థితులపై తన అసంతృప్తిని వంశీకృష్ణ వ్యక్తం చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఇప్పటికే పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్‌లో మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ వర్గాల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ లేఖతో ఆ విభేదాలు మరోసారి చర్చకు వచ్చాయి. అసలే ప్రజల్లో పార్టీ నాయకులపై వ్యతిరేకత ఉందని భావిస్తున్న తరుణంలో.. నేతల మధ్య అంతర్గత విభేదాలు పార్టీకి ఇబ్బందికరంగా మారుతున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

తల్లిని, బిడ్డని ఒక్కటి చేసి..ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్



హైదరాబాద్: ఉపాధి కల్పిస్తామని నమ్మించి మోసం చేయడంతో మస్కట్‌లో చిక్కుకుపోయిన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గానికి చెందిన తుప్పుడు లక్ష్మిని సురక్షితంగా స్వదేశానికి రప్పించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన మాట నిలబెట్టుకున్నారు. నెల రోజుల్లోనే తల్లిని ఇంటికి తీసుకొస్తానని ఆమె కుమారుడు రాజుకు ఇచ్చిన హామీని నెరవేర్చి ఆ కుటుంబంలో ఆనందం నింపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని గోకఫసల్వాద గ్రామానికి చెందిన తుప్పుడు లక్ష్మి, భర్త వెంకటప్ప ఉపాధి కోసం ఫిబ్రవరి 27న మస్కట్‌కు వెళ్లారు. అయితే అక్కడికి చేరుకున్న తర్వాత ఏజెంట్ చెప్పిన పనికి భిన్నమైన పని అప్పగించడంతో ఆమె తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా యజమాని (కఫీల్) ఆమె పాస్‌పోర్టును స్వాధీనం చేసుకుని స్వదేశానికి పంపించేందుకు నిరాకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.తనను విదేశాలకు పంపించిన ఏజెంట్ కూడా ఫోన్‌కు స్పందించకుండా, తిరిగి భారత్‌కు పంపించేందుకు రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు లక్ష్మి కుటుంబానికి తెలిపింది. ఈ క్రమంలో ఆమె వైఫై, సిమ్ కార్డు సేవలు కూడా నిలిచిపోవడంతో కుటుంబ సభ్యులతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. చివరకు పక్కింటి వారి ఇంటర్నెట్ సహాయంతో తన కుమారుడు రాజును సంప్రదించి అక్కడ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

బైపాస్ వద్ద గుండె, లివర్‌ను పోలిన అవయవాలు.. మహబూబాబాద్ జిల్లాలో కలకలం



మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో రోడ్డుపై గుండె, లివర్‌ను పోలిన అవయవాలు కనిపించడం కలకలం రేపింది. చిన్న వంగర బైపాస్ వద్ద అవయవాలు కనిపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. దీనిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు రహదారి పక్కన పడివున్న అవయవాలను పరిశీలించారు. అవి మానవ అవయవాలా? లేక జంతువులకు సంబంధించినవా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ అవి మానవ అవయవాలైతే ఏదైనా హత్య జరిగిందా? అనే కోణంలోనూ అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు. అవయవాలపై పరిశీలన అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

యూట్యూబ్ చూసి దొంగతనాలు చేసే మోస్ట్‌వాంటెడ్ ఫ్యామిలీ ఉమెన్

హైదరాబాద్ : చూడటానికి చాలా అమాయకురాలు. మాట కలిపితే ఎంతో ఆప్యాయంగా పలకరిస్తుంది. ఏ అవసరం వచ్చినా పక్కింటి వాళ్లకు నేనున్నానంటూ భరోసా ఇస్తుంది. కొత్తగా ఇల్లు అద్దెకు తీసుకుని క్షణాల్లో చుట్టుపక్కల వారితో కుటుంబసభ్యురాలిగా కలిసిపోవడం ఆమె నైజం. కానీ దాని వెనుక ఉన్న అసలు కథ తెలుసుకొని పోలీసులే ఖంగుతిన్నారు. పగలు ఎంతో పద్ధతిగా, కలుపుగోలుగా కనిపించే ఆ మహిళ పక్కింట్లో ఎవరూ లేని సమయం చూసి తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుంది. యూట్యూబ్‌ను గురువుగా మార్చుకుని పోలీసులకే చెమటలు పట్టించింది ఈ హైటెక్ కిలాడీ.అద్దె ఇల్లు తీసుకుని, పక్కింటి వారితో స్నేహం నటించిఆ మె స్టైల్ పూర్తిగా భిన్నం. అద్దె ఇల్లు తీసుకుని, పక్కింటి వారితో స్నేహం నటించి వారింట్లోనే



దోచుకోవడం ఆమె స్పెషాలిటీ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పాగా జయ ఆర్థిక ఇబ్బందులతో ఇంజనీరింగ్ తొలి ఏడాదిలోనే చదువుకు స్వస్తి పలికింది. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో నగరానికి వచ్చి నేరాల బాట పట్టింది. నగరానికి చెందిన వ్యక్తినే ప్రేమ వివాహం చేసుకున్న జయ ఉప్పల్‌లోని న్యూ భరత్ నగర్‌లో నివాసం ఉంటూ పక్కా ప్లానింగ్‌తో వరుస చోరీలకు స్కెచ్ వేసింది.నిందితురాలు అద్దె ఉండే ఇంట్లో పక్కింటి వారితో స్నేహంగా ఉన్నట్లు నటిస్తుంది. అవసరం ఉందని పక్కింటి వారి తాళాలు తీసుకుంటుంది. అచ్చం అలాంటి నకిలీ తాళాలనే తయారు చేసుకుంటుంది. ఆ తరువాత పక్కింట్లో ఎవరూ లేని సమయం చూసి బురఖా వేసుకొని దొంగతనం చేస్తుంది. నిందితురాలు జయ యూట్యూబ్?లో చూసి నేర్చుకున్న టెక్నిక్?తో, ఎప్పుడూ తన వెంట ఉండే హ్యాండ్ కట్టర్ మెషిన్?తో బీరువా పగలగొట్టి చోరీ చేస్తుంది - సుమతి, మల్కాజిగిరి సీపీదొంగలించిన నగలు ఆన్?లైన్?లో అమ్మకంచోరీల కోసం జయ ఆడిన మైండ్ గేమ్ అంతా ఇంతా కాదు. కట్టుకున్న భర్తకు సైతం అనుమానం రాకుండా వేరే ఊరికి వెళ్తున్నట్లు నమ్మించి బస్?స్టాండ్ వరకు వెళ్లేది. అక్కడి నుంచి గుట్టుగా క్యాబ్ బుక్ చేసుకుని మళ్లీ నగరంలోకే వచ్చి తన టార్గెట్?ను ఫినిష్ చేసేది. దొంగిలించిన ఆభరణాలను ఎక్కడ, ఎలా విక్రయించాలనేది కూడా ఆన్లైన్?లోనే నేర్చుకుంది. ఆన్లైన్ ప్లాట్ ఫామ్స్ ద్వారా కొనుగోలుదారులను సంప్రదించి కాజేసిన సొత్తును విక్రయించేది. దాంతో వచ్చిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడిపేది. ఉప్పల్, మేడిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జగద్గిరిగుట్ట పరిధిలో ఏకంగా ఐదు దొంగతనాలకు పాల్పడి మోస్ట్ వాంటెడ్?గా మారింది.

మద్యం స్కామ్ కేసులో అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు



అమరావతి, నవంబర్ 3: వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నోటీసులు జారీ చేసింది. బుధవారం) విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మద్యం అక్రమ రవాణా కేసుకు సంబంధించి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి గతంలో నోటీసులు ఇవ్వగా తన ఆరోగ్యం బాగోలేదంటూ అంబటి రాంబాబు లేఖ పంపిన విషయం తెలిసిందే. ఆ తరువాత తన గుండెకు స్టంట్‌లు వేయడంతో ఆ ఆసుపత్రి ఇచ్చిన నివేదికను ఈడీ అధికారులకు పంపించారు.గత నెల 29, ఈనెల 4వ తేదీల్లో విచారణకు రావాల్సిందిగా అంబటిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెయిల్‌లో కోరారు. అయితే తాను మెయిల్ చేసుకోలేదని మాజీ మంత్రి చెప్పడంతో.. తిరిగి నోటీసులు పంపించారు. రేపు ఈ రావాలని నోటీసుల్లో పేర్కొనగా.. అంబటి రాంబాబు కూడా విచారణ వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

మురసు తుఫాన్.. ప్రాణ నష్ట నివారణే తొలి ప్రాధాన్యం



అమరావతి:అమరావతి, నవంబర్ 3: మురసు తుఫాన్ ప్రభావం, ప్రస్తుత పరిస్థితిపై ఉన్న తాధికారులు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ తదనంతర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు నిర్దేశం చేశారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, రహదారుల కనెక్టివిటీపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చూడడం ప్రథమ ప్రాధాన్యమన్నారు. ప్రజలు తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలని తెలిపారు. చివరి వ్యక్తికీ సహాయం అందే వరకు యంత్రాంగం విశ్రమించవద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ 5 గంటలు కీలకం... రాత్రికి తుఫాన్ తీవ్రత పూర్తిగా తగ్గే అవకాశం ఉందని సీఎం అన్నారు. ప్రకాశం, బాపట్లలో వర్షపాతం మరింత పెరిగిందని.. వచ్చే 4 నుంచి 5 గంటలు కీలకమని వెల్లడించారు. బాపట్ల, గుంటూరు, ప్రకాశం, పల్నాడు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయన్నారు. 21 పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా వర్షపాతం నమోదవుతోందని తెలిపారు. సాయంత్రం వరకు ఎవరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి జిల్లాల కలెక్టర్లను, మున్సిపల్ కమిషనర్లను అప్రమత్తం చేసి... క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిన్న రాత్రి వర్షం పడినప్పటికీ ఈరోజు సాధారణ పరిస్థితి నెలకొందన్నారు. చెరువులు, రిజర్వాయర్లు, వాగులు ఏవీ ప్రమాదకర స్థాయిలో లేకున్నా... నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షం నీరు వృధా కాకుండా సమర్థనీటి నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన ప్రకాశం, బాపట్ల జిల్లాలో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పునరుద్ధరణ పనులు వేగంగా చేయాలన్నారు. తుఫాన్ సమయంలో అధికారుల నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ అద్భుతంగా పనిచేశారని ప్రశంసిస్తూ.. అందరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు.తుఫాన్ బాధితుల్లో సానుకూల స్పందన: అధికారులుక్షేత్రస్థాయిలో సిబ్బంది, యంత్రాంగం తక్షణ స్పందనతో తుఫాన్ బాధితుల్లో సానుకూల స్పందన వస్తున్నట్లు సీఎంకు అధికారులు తెలిపారు. ఒంగోలు–బాపట్లకు సమీపంలో 120 కి.మీ.వేగంతో తుఫాన్ వయనిస్తోందన్నారు. ఒంగోలులో పలుచోట్ల పడిపోయిన చెట్లను వెంటనే క్లియర్ చేసినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. నెల్లూరు జిల్లాలో వ్యవసాయ భూముల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టి పంటలు దెబ్బతినకుండా చూస్తున్నామని కలెక్టర్ చెప్పారు. పల్నాడు, మార్కాపురం, గుంటూరు జిల్లాలో పలుచోట్ల నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని సీఎంకు అధికారులు తెలియజేశారు.

రాధా గెలుపుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం

అమరావతి, నవంబర్ 3:



వంగవీటి రాధాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్ రాధా గెలుపుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం
విజయవాడ మేయర్ ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి రాధా ఆధిక్యం అనూహ్యంగా రెండో స్థానంలో ఏబీ వెంకటేశ్వరరావు, మూడో స్థానంలో వైసీపీ రాధా నాయకత్వంలో విజయవాడ అభివృద్ధి చెందుతుందని పవన్ ఆకాంక్ష రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న విజయవాడ మేయర్ ఎన్నికల ఫలితాలపై డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ తన పుట్టినరోజు నాడే విజయవార్త వింటారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నేడు రాధాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ ఒక ప్రకటన విడుదల చేశారు.“జనసేన నాయకుడు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ జన్మదినం నాడే ఆయన శుభవార్త వింటారు. ఆయన నాయకత్వంలో విజయవాడ నగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే విశ్వాసం ఉంది. వంగవీటి రాధాకృష్ణ గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ణి స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో అందరి దృష్టి విజయవాడ మేయర్ పీఠంపైనే నిలిచింది. ఇక్కడ జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి తరపున వంగవీటి రాధా బరిలో నిలవగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో మాజీ ఐపీఎస్ కోరుకుంటున్నాను,” అని పవన్ కళ్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో అందరి దృష్టి విజయవాడ మేయర్ పీఠంపైనే నిలిచింది. ఇక్కడ జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి తరపున వంగవీటి రాధా బరిలో నిలవగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రంగంలోకి దిగడంతో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది. ప్రస్తుతం వెలువడుతున్న కౌంటింగ్ సరళి ప్రకారం, అధికార కూటమి అభ్యర్థి వంగవీటి రాధా స్పష్టమైన ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అనూహ్యంగా, ఏబీ వెంకటేశ్వరరావు రెండో స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో అందరి దృష్టి విజయవాడ మేయర్ పీఠంపైనే నిలిచింది. ఇక్కడ జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి తరపున వంగవీటి రాధా బరిలో నిలవగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో మాజీ ఐపీఎస్ వైసీపీ అభ్యర్థి, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మూడో స్థానానికి పరిమితమయ్యారు. దీంతో కూటమి శ్రేణులు సంబరాలకు సిద్ధమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ముందుగా చెప్పి నట్టే రాధాకు పుట్టినరోజు కానుకగా విజయం దక్కనుందని వారు అభిప్రాయపడుతున్నారు.

రాప్తాడు రంపం దాడి ఉన్మాదిపై కఠిన సెక్షన్లతో కేసులు.



అమరావతి:

రాప్తాడు రంపం దాడి ఉన్మాది హేమంత్‌పై పోలీసులు పలు కఠిన సెక్షన్లతో కూడిన కేసులు నమోదు చేశారు. దాడిలో బాధితురాలిని కాపాడే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మి అనే విద్యార్థి ఫిర్యాదుతో అతడిపై పలు సెక్షన్లు జోడించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు హేమంత్‌పై భారతీయ న్యాయ సంహిత (దీమీ) సెక్షన్ 109(1) కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అలాగే రంపంతో బాలిక ముఖం, వీపు భాగాలపై దాడి చేసి గాయపరిచినందుకు దీమీ సెక్షన్ 118(1) కింద కేసు పెట్టారు. పాఠశాలలోకి చొరబడి పదునైన ఆయుధంతో దాడికి పాల్పడినందుకు దీమీ సెక్షన్ 333ను కూడా చేర్చారు.ఈ ఘటనలో గాయపడిన విద్యార్థిని గోపిక ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంలోని సెక్షన్ 3(2)(జ) కింద కూడా కేసు నమోదు చేశారు. కాగా నిందితుడు హేమంత్‌కు జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, రాప్తాడు ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన గోపిక ఆరోగ్యం క్రమంగా మెరుగవుతోంది. బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు, పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హేమంత్ కూడా ఆసుపత్రిలోనే చికిత్స తీసుకుంటున్నాడు. అతడి కాలు తీసేయాల్సిన అవసరం రావొచ్చని ఇప్పటికే వైద్యులు వెల్లడించారు.

పెనుకొండ మున్సిపాలిటీలో వైసీపీకి సున్నా.. మొత్తం వార్డులు కూటమికే



పెనుకొండ :ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. శ్రీసత్యసా యి జిల్లా పెనుకొండ మున్సిపాలిటీని టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి క్లీన్ స్వీప్ చేసింది. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 23 వార్డులను కైవసం చేసుకుని, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక్క స్థానం కూడా దక్కకుండా చేసింది.వివరాల్లోకి వెళ్తే, పెనుకొండ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. గెలుపొందిన 23 వార్డులలో తెలుగుదేశం పార్టీ 21 స్థానాల్లో విజయం సాధించింది. కూటమిలోని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలు చెరొక వార్డులో గెలుపొందాయి.ఈ ఎన్నికల్లో వైసీపీ ఒక్క వార్డులోనూ గెలవలేకపోయింది. దీంతో పెనుకొండ మున్సిపల్ పాలకవర్గం మొత్తం కూటమి చేతికి వచ్చినట్లయింది. ఈ ఫలితాలతో కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి.

ఆర్టీజీఎస్, టెక్నాలజీతో తుపానుల గండం గట్టెక్కాం



అమరావతి:రాష్ట్రంపై వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుపానులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, టెక్నాలజీని వాడుకుంటూ పక్కా ప్రణాళికతో పనిచేయడం వల్లే ప్రాణనష్టాన్ని నివారించగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుఫాన్ సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం స్పందించిన తీరును ఆయన వివరించారు.తుపాను సహాయక చర్యల్లో భాగంగా రెస్క్యూ, రిలీఫ్, పునరావాసం అనే మూడు కీలక అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామని ఆయన తెలిపారు. “ఈ రెండు తుపానుల గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, గాలుల వేగాన్ని విశ్లేషించుకుంటూ ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు పక్కా సమాచారం అందించగలిగాం. ‘అవేర్’ (ూఔూౌ=ఙు) వేదిక ద్వారా విశ్లేషించుకుని, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నాం. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ వంటి అంశాలను 90 శాతం కచ్చితత్వంతో అంచనా వేశాం. ఈ అంచనాలను క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చి చూసినప్పుడు మా విశ్లేషణ నిజమని తేలింది” అని చంద్రబాబు పేర్కొన్నారు.ఈ ముందస్తు అంచనాల వల్లే ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సిబ్బందిని, అవసరమైన పరికరాలను మోహరించగలిగామని ఆయన చెప్పారు. అధికార యంత్రాంగాన్ని ఉన్నతస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కదిలించి, పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగామని అన్నారు.విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, రాష్ట్రవ్యాప్తంగా 31 వేల విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 4095 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని సీఎం తెలిపారు. 548 సబ్ స్టేషన్ల నుంచి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. “సాధారణంగా ఇంతటి నష్టాన్ని పూడ్చడానికి కనీసం 20 రోజులు పడుతుంది. కానీ పక్కా ప్రణాళికతో కేవలం 4 నుంచి 5 రోజుల్లోనే విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టగలిగాం” అని చంద్రబాబు వివరించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండి పనిచేశారని సీఎం ప్రశంసించారు. కుండపోత వర్షంలోనూ విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారని, కూలిన చెట్లను తొలగిస్తూనే స్తంభాలు వేశారని గుర్తుచేశారు. ఆక్వా చెరువుల్లో పడిపోయిన స్తంభాలను సైతం తిరిగి నిలబెట్టారని, ఈ ప్రక్రియ కోసం పెద్ద ఎత్తున డ్రిల్లింగ్ మిషన్లను వినియోగించామని వివరించారు. ఈ సహాయక చర్యల్లో విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారని చంద్రబాబు అభినందించారు. మొత్తం మీద, ముందస్తు అంచనాలు, టెక్నాలజీ వినియోగం, అధికార యంత్రాంగం సమన్వయం, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే తుపానుల ప్రభావాన్ని వీలైనంత త్వరగా అధిగమించి, సాధారణ పరిస్థితులు నెలకొల్పగలిగామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

చర్చిపేట నుంచి ఛైర్ పర్సన్ స్థాయికి.. స్ఫూర్తినింపుతున్న దళిత బిడ్డ మురాల జ్యోతి ప్రస్థానం



అమరావతి:సాధారణ దళిత కుటుంబం నుంచి వచ్చిన మురాల జ్యోతి మున్సిపల్ ఛైర్ పర్సన్ అయ్యారు. తల్లిదండ్రులు పారిశుధ్య కార్మికులు కాగా, ఆమె నర్సుగా పనిచేస్తున్నారు. ఆర్థిక బలం లేకపోయినా భర్త ప్రోత్సాహంతో ఎన్నికల బరిలోకి దిగి నిడదవోలు మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా విజయాన్ని సాధించి సత్తా చాటారు. సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ ఛైర్ పర్సన్‌గా ఎదిగిన మురాల జ్యోతి ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసిన మురాల గణేష్, నాగమణి దంపతులకు చివరి సంతానంగా జన్మించిన మురాల జ్యోతి జీవితం పూలబాటేమీ కాదు. చదువుకునే వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిదైనప్పటికీ.. అన్న అక్క ఇచ్చిన ధైర్యంతో ముందుకు సాగింది. అనంతరం గత 10 ఏళ్లుగా భర్త కళ్లె సురేశ్ ఇచ్చిన ప్రోత్సాహం, నిరంతర తోడ్పాటు ప్రజా జీవితం వైపు అడుగులు వేసేలా చేసింది. పారిశుద్ధ్య కార్మికుల కడుపున పుట్టి... నిడదవోలు పట్టణ భవిష్యత్తును శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే బాధ్యతను భుజానెత్తుకున్న ధీరవనిత మురాల జ్యోతికి ఆర్థిక బలం లేకపోవచ్చు... కానీ ప్రజలకు మంచి చేయాలనే కొండంత ఆత్మబలమే ఆమెను ఈ స్థానంలో నిలబెట్టింది.కష్టాలు, కన్నీళ్లను అధిగమించి, ఆశయాల సాధనకు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసిన ఆమె జీవిత చిత్రం ఒక పట్టుదలకు ప్రత్యక్ష నిదర్శనం.ఆర్థిక బలం లేకపోయినా, ప్రజాసేవే పరమావధిగా అడుగులు వేస్తూ, సామాన్యులు కూడా రాజకీయాల్లో ఉన్నత స్థానానికి ఎదగగలరని నిరూపించింది మురాల జ్యోతి..నాయకురాలిగా మారిన సాధారణ దళిత మహిళచర్చిపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్య (1–5)తో ప్రారంభమైన ఆమె విద్యాభ్యాసం, ఎన్టీఆర్ హైస్కూల్‌లో పదో తరగతి వరకు సాగింది. నిడదవోలు మహిళా కళాశాలలో ఇంటర్మీడియట్, స్థానిక ాఎణ డిగ్రీ కళాశాలలో బి.ఏ (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్) పూర్తి చేశారు. చదువుకునే రోజుల్లోనే తల్లిదండ్రులు ఇద్దరూ కన్నుమూశారు. ఆ సమయంలో లోకమంత చీకటైపోయినా, కష్టాలకు వెరవక మొక్కవోని ధైర్యంతో ముందుకెళ్లారు.కరోనా కష్టకాలంలో నిస్వార్థ సేవలునర్సుగా పనిచేస్తూ ప్రజారోగ్యం కోసం తనవంతు సేవలు అందించిన జ్యోతి, కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవ చేశారు. ఆర్థికంగా ఎలాంటి అండదండలు లేకపోయినా, ప్రజలకు మంచి చేయాలనే బలమైన తపనే ఆఎలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి ెను ప్రజాసేవ వైపు నడిపించింది.రాజకీయాల్లో వీరమహిళగా ప్రస్థానం2024లో జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుని నిడదవోలులో వీరమహిళగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. 31 ఏళ్ల వయస్సులోనే రాజకీయం వైపు వచ్చి ఈ రోజు నిడదవోలు మున్సిపల్ ఛైర్ పర్సన్ స్థాయికి ఎదగడం ఒక చారిత్రాత్మక పరిణామం. పిల్లలు కౌశిక్, గుణశ్రీలతో పాటు మున్సిపాలిటీ ప్రజలందరినీ తన కుటుంబంగా భావిస్తున్నారు జ్యోతి..

జగన్ అడ్డా కడపలో టీడీపీ హవా.. నాలుగు మున్సిపాలిటీలు కైవసం



కడప, నవంబర్ 3:

ఏపీలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నాయి. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో పలు మున్సిపాలిటీల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలను టీడీపీ కైవసం చేసుకుంది. బద్వేల్ మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. రాజంపేట మున్సిపాలిటీలోనూ టీడీపీ విజయం సాధించి మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. రాయచోటిలో మున్సిపాలిటీని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. మైదుకూరు మున్సిపాలిటీలోనూ టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు.ఇక ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో నాలుగు చోట్ల టీడీపీ, ఒక చోట బీజేపీ గెలుపొందినట్లైంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టీడీపీ, బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఆయా ప్రాంతాల్లో విజయం సాధించిన అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలకు సిద్ధమవుతున్నారు.

రూ.21,800 కోట్ల మెట్రో పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం

పుణె, నవంబర్ 3 : మన దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు అవి ప్రధాన కేంద్రాలని ఆయన నొక్కి చెప్పారు. రూ.21,800 కోట్లతో నిర్మించిన పుణె మెట్రో ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్? ద్వారా ప్రారంభించారు. పింక్ లైన్ అని పిలిచే పూణె మెట్రో లైన్?3ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన పట్టణాభివృద్ధి గురించి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్? కూడా పాల్గొన్నారు."మన పట్టణాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదు. అవి దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలు. మనం వందలాది చిన్న పట్టణాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ దార్శనికతను మనస్సులో ఉంచుకునే ఈ ఏడాది అర్బన్? ఛాలెంజ్ ఫండ్?ను ఆమోదించాం. ఈ ఫండ్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1 లక్ష కోట్ల నిధులను అందిస్తోంది. రానున్న సంవత్సరాల్లో దేశంలోని పట్టణాలకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే దీని లక్ష్యం.



ఇందుకోసం స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగానికి చెందిన సహచరులు ముందుకు రావాలని నేను కోరుతున్నాను. మనమందరం ఒక మిషన్ మోడ్?లో కలిసి పనిచేయాలి."
– ప్రధాని నరేంద్ర మోదీమెట్రోతో ప్రాంతాల మధ్య అనుసంధానంకొత్తగా ప్రారంభించిన మెట్రో ప్రాజెక్టుల వల్ల పుణెలోని కొత్త, పాత ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "పుణె మెట్రోలో మరొక లైన్ ఈ రోజు ప్రారంభం కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. పదేళ్ల క్రితం, పుణెలో ఈ ప్రాజెక్టు మొదటి దశకు శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. హింజావాడి, శివాజీనగర్ మధ్య మెట్రో సేవలు ప్రారంభం కావడంతో, పుణెలోని ఒక ప్రధాన ఐటీ హబ్?కు ఇప్పుడు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ రోజు పనులు ప్రారంభమైన కొత్త లైన్?, పుణె పాత, కొత్త ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.కీలక రంగాలకు కేంద్రంగా పుణెభారతదేశం అభివృద్ధిలో పుణె పాత్రను హైలెట్ చేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మహానగరం ఐటీ, ఆటోమోటివ్?, ఫార్మాస్యూటికల్స్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగాలకు కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. "ఈ రోజు పుణె నగరం వికసిత్ భారత్ శక్తిని చాటుతోంది. ఐటీ, ఆటోమోటివ్, ఫార్మాస్యూటికల్స్ నుంచి స్టార్టప్స్, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగం వరకు అన్ని రంగాలకు కేంద్రంగా ఎదుగుతోంది. పుణె మన దేశ యువత కలలు, ఆకాంక్షల వేదిక. స్థానిక మెట్రో కనెక్టివిటీ బలోపేతం కావడం పుణె నగరాభివృద్ధికి సరికొత్త వేగాన్ని అందించనుంది" అని మోదీ అన్నారు.
ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంమెట్రో లైన్? కోసం ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్య నమూనా (పీపీపీ)ను అనుసరించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. "ఈ మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ–ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో నిర్మించారు. ఇది దేశ పురోగతిని మరింత వేగవంతం చేసే విజయవంతమైన నమూనా. మిత్రులారా, ఈ రోజు భారతదేశంలోని ప్రతి పౌరుడు, యువతీ యువకులు వికసిత్ భారత్? నిర్మాణానికి పూర్తి అంకిత భావంతో పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు.

ఢిల్లీ వ్యాపార సంఘాల పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : నిరసనకారుల ఆందోళనల వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఢిల్లీలోని వ్యాపార సంఘాల వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని.. ఆందోళనలను నిర్వహించేవారిని ఢిల్లీ ఢిల్లీ ప్రతివాదులుగా పిటిషన్‌లో పేర్కోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీలో సుదీర్ఘ నిరసనలపై కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు నోటీసులు జారీ చేసింది.నిరసనల వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పండుగల సీజన్‌లో ఆందోళనల వల్ల కన్నాట్ ప్లేస్ (జూ) వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వ్యాపారాల సంఘాలు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాయి. తమకు న్యాయం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాయి. కాగా.. పిటిషన్‌పై విచారణ చేసిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసనకారులను, ఆందోళన నిర్వహించే వారిని పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చకపోతే ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని.. వారి పేర్లను కూడా పిటిషన్‌లో చేర్చాలని సూచించింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'ప్రాథమిక హక్కుల పేరుతో నిరసన ప్రాంతాలను.. నిరవధికంగా ఒక్కరే ఆక్రమించలేరు. ఇతరుల ఆవేదననూ గుర్తించాలి. సమాజంలో ఇతరులకు కూడా.. తమ సమస్యలపై గళమెత్తే హక్కు ఉంటుందని గుర్తించాలి' అని వ్యాఖ్యానించింది. కాగా.. మాస్ డిటెన్షన్లు, పోలీసు బలప్రయోగాలు, మెట్రో స్టేషన్లు, ఇంటర్నెట్ సేవల నిలిపివేతపై దాఖలైన పిటిషన్లను కూడా సుప్రీంకోర్టు విచారణ చేసింది.

అలాంటి శారీరక సంబంధం అత్యాచారం కాదు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ: పరస్పర అంగీకారంతో కొనసాగిన శారీరక సంబంధాన్ని బంధం విఫలమైన తర్వాత అత్యాచారంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రేమ సంబంధం లేదా వివాహ బంధం కొన సాగిన సమయంలో ఇరువురి అంగీకారం తో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని అత్యాచారంగా పేర్కొనలేమని తేల్చి చెప్పింది. బంధం ముగిసిందన్న కారణంతో దానిని నేరంగా మార్చడం సరికాదని అభిప్రాయపడింది. ఈ మేరకు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. కేరళకు చెందిన సంతోశ్ కుమార్ అనే వ్యక్తిపై నమోదైన అత్యాచారం, మోసం కేసు నుంచి అతనికి విముక్తి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది.విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరువురి మధ్య బంధం సజావుగా కొనసాగుతున్న సమయంలో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని, ఆ బంధం ముగిసిన తర్వాత అత్యాచారంగా



చిత్రీకరించడం చట్టపరంగా సమర్థనీయం కాదని పేర్కొంది. కేవలం సంబంధం విఫలమైందనే కారణంతో గతంలో ఇచ్చిన అంగీకారాన్ని నేరంగా పరిగణించలేమని తెలిపింది. వంటి అంశాలు ఉంటే వాటిని ంగా పరిగణించాల్సిందేనని స్పష్టం చేసింది. సంబంధాలు విఫలమైన ప్రతిసారీ క్రిమినల్ కేసులు నమోదు చేయడం వల్ల అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. ఈ తీర్పు ద్వారా పరస్పర అంగీకార సంబంధాలు, లైంగిక నేరాల మధ్య స్పష్టమైన గుర్తించాలని సుప్రీంకోర్టు సూచించింది.

2029 నాటికి రూ.3 లక్షల కోట్ల రక్షణ ఉత్పత్తులు - రూ.50వేల కోట్ల ఎగుమతులే లక్ష్యం: రాజ్‌నాథ్ సింగ్

దిల్లీ: వేగంగా మారుతున్న యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సైనిక సామర్థ్యాలను ఎప్పటికప్పుడు బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణకు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఆయుధాలు, యుద్ధ పరికరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించి, దేశీయంగానే వాటిని తయారు చేసుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలనేదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఇందుకోసం దేశీయ రక్షణ పరిశ్రమను ప్రోత్సహిస్తోందని చెప్పారు. అలాగే, 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువను రూ.3 లక్షల కోట్లకు, రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మంగళవారం రాజస్థాన్?లోని



జైసల్మేర్‌లో జరిగిన రక్షణ శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ మేరకు ప్రసంగించారు."2014-15లో దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.46,429 కోట్లుగా ఉండేది. అది కాస్త 2025-26 నాటికి రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్లకు పెరిగింది. అంటే పదేళ్లలోనే రక్షణ ఉత్పత్తుల రంగం గణనీయంగా అభివృద్ధి చెందింది. అలాగే రక్షణ ఎగుమతుల్లోనూ భారీ పెరుగుదల నమోదైంది. 2014లో రూ.2,000 కోట్ల కంటే తక్కువగా ఉన్న రక్షణ ఎగుమతులు ప్రస్తుతం సుమారు రూ.40 వేల కోట్లకు పెరిగాయి. ఈ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాల ని కేంద్రం భావిస్తోంది."రికార్డు స్థాయిలో రక్షణ బడ్జెట్ పెంపుసా ంకేతికతతో నడిచే ఆధునిక యుద్ధ అవసరాలకు అనుగుణంగా సైన్యాన్ని సిద్ధం చేయడానికి ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలను రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ముఖ్యంగా 'బడ్జెట్, మూలధన సేకరణ', 'సాంకేతికత, మానవ వనరులు' వంటి కీలక రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్?ను రికార్డు స్థాయిలో రూ.7.85 లక్షల కోట్లకు పెంచినట్లు, అందులో రూ.2.19 లక్షల కోట్లు మూలధన కేటాయింపులు ఉన్నాయని చెప్పారు.అసాని, భైరవ్, శక్తిబాన్ గురించి ప్రస్తావనకేవలం ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉంటేనే సైన్యం బలంగా మారదని, అందుకు తగ్గట్టుగా సిబ్బంది సామర్థ్యం, శిక్షణ, సంసిద్ధత ముఖ్యమని నొక్కి చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా సైనిక దళాలు తమ వ్యవస్థల్లో నిరంతర మార్పులు చేసుకుంటున్నాయని చెప్పారు. భారత సైన్యాన్ని ఆధునీకరించే ప్రక్రియలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన అసాని, భైరవ్, శక్తిబాన్ ప్లాటూన్ల గురించి ఆయన మాట్లాడారు. భారత సైన్యంలో ప్రవే శపెట్టిన ఈ కొత్త మిలిటరీ విభాగాలు యు ద్ధభూమిలో మారుతున్న పరిస్థితులను చాలా తంగా పనిచేస్తున్నాయని ప్రశంసించారు.

దీపావళి వేళ టపాసుల విక్రయాలపై సుప్రీంకోర్టు సీరియస్

దిల్లీ:దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలు, వినియోగంపై విధించిన ఆంక్షలు అమలుకాకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. నిబంధనలు విధించినప్పటికీ దిల్లీ మార్కెట్లలో అన్ని రకాల క్రాకర్లు విక్రయిస్తున్నట్లు వచ్చిన వార్తా కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదేశాలను ఉల్లంఘించి బాణసంచా అమ్ముతున్న వారిపై దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలేతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.దిల్లీ మార్కెట్లలో బాణసంచా విక్రయాలపై హిందుస్థాన్ టైమ్స్?లో ప్రచురితమైన కథనాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. ముందురోజు కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా దుకాణాల్లో అన్ని రకాల క్రాకర్లు అందుబాటులో ఉన్నాయని ఆ కథనం పేర్కొన్నట్లు తెలిపింది. లైసెన్స్ ఉన్నవి, లేనివి, క్యూఆర్ కోడ్ కలిగినవి, లేనివి అనే తేడా లేకుండా మార్కెట్లలో విక్రయాలు జరుగుతున్నట్లు వార్తలో పేర్కొన్నారని గుర్తుచేసింది. ఈ విషయాన్ని అదనపు సొలిసిటర్



జనరల్ ఐశ్వర్య భాటికి తెలియజేస్తూ, విక్రయాల వ్యవహారాన్ని పరిశీలించాలని సూచించింది.దీపావళి సందర్భంగా దిల్లీ పరిధిలో బాణసంచా వినియోగానికి సుప్రీంకోర్టు పరిమిత అనుమతులు ఇచ్చింది. నవంబర్ 7, 8 తేదీల్లో మాత్రమే గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు అవకాశం కల్పించింది. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా కాల్చాలని స్పష్టం చేసింది. ఈ సమయాలకు వెలుపల క్రాకర్లు పేల్చేందుకు అనుమతి లేదని పేర్కొంది. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, దీపావళి సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం గత అక్టోబర్ 29న ఇచ్చిన ఉత్తర్వుల్లో వివరించింది.దీపావళి సందర్భంగా ఇచ్చిన తాత్కాలిక వెసులుబాటు నవంబర్ 8తో ముగియనుంది. నవంబర్ 9 నుంచి దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో బాణసంచాపై గతంలో విధించిన సంపూర్ణ నిషేధం తిరిగి అమల్లోకి వస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బాణసంచా నిషేధానికి సంబంధించిన కేసులో దాఖలైన పలు దరఖాస్తులపై ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విధించిన ఆంక్షలు సక్రమంగా అమలు కాకపోవడంపై కూడా న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలుష్య నియంత్రణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ఆశించిన స్థాయిలో లేవని అభిప్రాయపడింది.

మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఎఫ్‌డీఏ కొరడా.. 9 కోట్ల విలువైన సరుకు సీజ్



మహారాష్ట్ర : మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కొరడా ఝళిపించింది. కల్తీకి పాల్పడుతున్న 19 వ్యాపార సంస్థల లైసెన్సులను ఎఫ్‌డీఏ సస్పెండ్ చేసింది. లైసెన్సులు రద్దయిన వ్యాపార సంస్థల్లో పతంజలి ఆయుర్వేద్ కూడా ఉంది. అంతేకాకుండా రూ.9 కోట్ల విలువైన సరుకును కూడా సీజ్ చేసింది. స్పెషల్ ఫెస్టివ్ సీజన్‌లో భాగంగా ఏడు డివిజన్లలోని 114 చోట్ల ఎఫ్‌డీఏ సోదాలు చేసింది. 3.53 లక్షల కిలోల విలువైన కల్తీ సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో పతంజలి ఆయుర్వేద్ డిస్ట్రిబ్యూటర్ అయిన ఎంఎస్ దివ్యా మహావితారక్ నుంచి 2,279.7 లీటర్ల నెయ్యిని సీజ్ చేశారు. ఆ సరుకు విలువ రూ.20.20 లక్షలు. ఛత్రపతి సంభాజీనగర్‌లో ఆ సరుకును సీజ్ చేశారు.ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు ఆహార కల్తీకి పాల్పడిన 19 వ్యాపార సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. ముంబై, అమరావతి, ఛత్రపతి శంభాజీనగర్‌లోని నమ్కీన్, స్వీట్‌మీట్, స్నాక్స్ తయారీ యూనిట్లలో సోదాలు చేశామని చెప్పారు. తయారీ యూనిట్లలో కంపెనీలు శుభ్రతను పాటించడం లేదని కనుగొనట్లు వెల్లడించారు. అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార ఉత్పత్తి చేస్తున్నారని వివరించారు.

త్రిపురలో బీఎస్ఎఫ్ జవాన్లపై దాడి.. సీఎం మాణిక్ సాహా ఆగ్రహం



త్రిపుర :గర్ పరిధిలోని ఆశబరిలో సోమవారం ఉదయం ఈ దాడి జరిగింది. దాడిలో గాయపడిన జవాన్ల వద్ద నుంచి స్మగ్లర్లు తుపాకులను లాక్కునేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా ప్రభుత్వ వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపుఉద్రిక్తత నెలకొంది. జవాన్లపై జరిగిన దాడిని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ఎక్స్‌లో తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న జవాన్లపై దాడి ఏమాత్రం సహించరానిదని ఆయన పేర్కొన్నారు. హింసాత్మక ఘటనలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

భారత్‌కు చేరిన 'ఐఎన్ఎస్ సుదర్శిని' నౌక: 22 వేల నాటికల్ మైళ్ల చరిత్రాత్మక యాత్ర పూర్తి!

సాహస యాత్ర 'లోకాయన్? 26'ను విజయవంతంగా పూర్తి చేసిన 'ఐఎన్?ఎస్? సుదర్శిని'కి భారత నౌకాదళం ఘనస్వాగతం పలికింది. ప్రపంచంలోని వివిధ మహాసముద్రాల గుండా 10 నెలల్లో 22వేల నాటికల్ మైళ్లకు పైగా సాగిన సుదీర్ఘ సాహసయాత్రను ముగించుకొని ఐఎన్?ఎస్? సుదర్శిని నవంబర్? 2న భారత్? తీరానికి వచ్చింది. భారత నౌకాదళ సామర్థ్యాలను, శిక్షణ ప్రమాణాలను, అంతర్జాతీయ సహకారానికి మన దేశం అందిస్తున్న ప్రాధాన్యతను చాటిచెబుతూ ఈ సుదీర్ఘయాత్ర జరిగింది."ఈ సుదీర్ఘ ప్రయాణంలో మేము 11 దేశాల్లోని 17 ఓడరేవులను సందర్శించాం. రెండు పెద్ద అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొన్నాం. అందులో మొదటిది ఫ్రాన్స్?లో జరిగిన 'ఎస్కాల్ ఎ సెట్'. అది 400 ఏళ్ల ఫ్రాన్స్? నౌకాయాన ఉత్సవం. అదే విధంగా జులై 4న అమెరికా 250వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంది. ఇందులోనూ మేము పాల్గొన్నాం.



వాస్తవానికి ఈ రెండు వేడుకలకు ఆహ్వానం అందుకున్న రెండు విదేశీ నౌకల్లో మన నౌక ఉండడం మనకు దక్కిన అతిపెద్ద గౌరవం. ఆసియా ఖండం నుంచి సగం ప్రపంచం దాటి అమెరికా వరకు ప్రయాణించిన ఏకైక నౌక ఐఎన్ఎస్ సుదర్శిని మాత్రమే. ఈ 10 నెలల్లో మేము దాదాపు 22 వేల నాటికల్? మైళ్లు ప్రయాణించాం. ఇందులో 214 రోజులు సముద్రంలోనే గడిపాం. భారతదేశానికి దూరంగా 287 రోజులు ఉన్నాం" అని ఐఎన్ఎస్ సుదర్శిని కమాండింగ్ ఆఫీసర్ రవికాంత్ నందూరి చెప్పారు.వాటర్ క్యానన్ సెల్యూట్‌సాహసయాత్ర పూర్తి చేసి స్వదేశానికి చేరుకున్న ఈ నౌకకు వాటర్ క్యానన్ సెల్యూట్ సమర్పించారు. నౌకాదళ బ్యాండ్ ప్రత్యేక ప్రదర్శనతో స్వాగతం పలికింది. మరోవైపు సుదీర్ఘ యాత్ర తర్వాత, తిరిగి వచ్చిన సిబ్బందికి స్వాగతం పలికేందుకు వారి కుటుంబ సభ్యులు జెట్టీ వద్దకు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఈ ఫ్లాగ్?-ఇన్? కార్యక్రమానికి సదరన్ నావల్? కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్?, కమాడింగ్-ఇన్-చీఫ్?, వైస్? అడ్మిరల్ సమీర్ సక్సేనా అధ్యక్షత వహించారు. నౌకా సిబ్బంది చూపిన అసాధారణ పట్టుదలను, వృత్తి నైపుణ్యాన్ని, కష్టాలను తట్టుకునే శక్తిని, విధి నిర్వహణ పట్ల వారికున్న అంకిత భావాన్ని ఆయన అభినందిం చారు. వాళ్లు మన దేశానికి, భారత నౌకాదళానికి ఎంతో కీర్తి, ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ సాహ సయాత్ర విజయవంతం కావడం అనేది మన నౌకాదళానికి ఉన్న ఉన్నత స్థాయి శిక్షణ, సముద్రయాన నైపుణ్యం, కార్యాచరణ సన్నద్ధతను ప్రతిబింబిస్తుందని సక్సేనా అన్నారు. భారతదేశపు సంపన్న నౌకాయాన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ ప్రయాణం ఒక గొప్ప అవకాశాన్ని కల్పించిందని ఆయన పేర్కొన్నారు."లోకాయన్? 26 యాత్ర 2026 జనవరి 26న ప్రారంభమైంది. ఈ చారిత్రాత్మక ప్రయాణంలో ఐఎన్?ఎస్? సుదర్శిని ఆసియా, యూరప్?, ఆఫ్రికా, ఉత్తర అమెరికా ఖండాల్లోని 11 దేశాలను, 17 వేర్వేరు ఓడరేవులను సందర్శించింది. ఈ యాత్రలో రెండుసార్లు అట్లాంటిక్ మహాసముద్రాన్ని దాటడం జరిగింది. అంతేకాదు వివిధ రకాల సముద్ర వాతావరణాల గుండా ప్రయాణం సాగింది. మన సిబ్బందికి అందించింది" అని వైస్? అడ్మిరల్ సమీర్ సక్సేనా అన్నారు.

సంపాదకీయం



సీఈసీపై సమరం.. ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం!

● ఎన్నికల సంఘం విశ్వసనీయతపై పెరుగుతున్న ప్రశ్నలు ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై విపక్షాల పోరాటం ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిదీ

స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది. ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కును రాజ్యాంగం కల్పించింది. ఈ హక్కుకు భంగం కలగకుండా చూడాల్సిన అత్యంత కీలకమైన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. కానీ ప్రస్తుతం దేశంలో ఎన్నికల సంఘం పనితీరు, ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహారశైలిపై రాజకీయంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)పై విపక్షాల పోరాటం మరింత ఉధృతమవుతోంది.ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో ఆదివారం నిర్వహించిన భారీ ర్యాలీ, బహిరంగ సభ విపక్షాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలన్న డిమాండ్‌తో చేపట్టిన ఈ ఆందోళన కేవలం ఒక వ్యక్తికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటం మాత్రమే కాదు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్న విపక్షాల డిమాండ్‌కు ప్రతిరూపంగా నిలిచింది. ఈ ఉద్యమం ద్వారా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపైనా విపక్షాలు రాజకీయ ఒత్తిడి పెంచుతున్నాయి.**ఓట్ల చోరీ అంశంతో రాజకీయ వేడి** రాహుల్‌గాంధీ మొదటి నుంచీ ఓట్ల చోరీ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. తొలుత సొంత పార్టీలోని కొందరు నాయకులు ఈ అంశం ప్రజలను అంతగా ఆకట్టుకుంటుందా అనే సందేహాలు వ్యక్తం చేసినప్పటికీ, ఆయన మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారాన్ని కొనసాగించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో లోపాలు, వివాదాలు వెలుగులోకి రావడంతో ఈ అంశానికి మరింత ప్రాధాన్యం పెరిగింది. ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా చర్చకు దారితీశాయి.**విపక్షాల ఐక్యతకు కొత్త వేదిక**రామ్‌లీలా మైదానంలో జరిగిన సభ ఇండియా కూటమి పార్టీలకు ఐక్యంగా పోరాడేందుకు ఒక వేదికగా మారింది. గతంలో పరస్పర విభేదాలున్న పార్టీలు సైతం ఈ అంశంపై కలిసివచ్చే పరిస్థితి ఏర్పడింది. తృణమూల్ కాంగ్రెస్ కూడా కూటమిలో బలమైన భాగస్వామిగా ముందుకు రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఒడిశాలోని బిజూ జనతాదళ్ ఇండియా కూటమిలో లేకపోయినా ఢిల్లీ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం గమనార్హం. అయితే కూటమిలో కీలక భాగస్వామి అయిన డీఎంకే ఈ ఆందోళనకు దూరంగా ఉండటం విపక్షాల మధ్య ఇంకా కొన్ని విభేదాలు ఉన్నాయని స్పష్టం చేస్తోంది.**సీట్ల సర్దుబాటే అసలైన సవాల్**విపక్షాలు ఐక్యంగా సమావేశాలు నిర్వహించడం, నిరసనలు చేపట్టడం ఒక ఎత్తయితే, ఎన్నికల సమయంలో ఐక్యతను కొనసాగించడం మరో ఎత్తు. ముఖ్యంగా రాష్ట్రాల వారీగా సీట్ల పంపకాల్లో ప్రాంతీయ పార్టీల ప్రయోజనాలు, కాంగ్రెస్ నాయకుల వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇవ్వకుండా విజయమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలి. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని ఇండియా కూటమి భావిస్తోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ సాధించిన విజయాలు అక్కడ బలమైన ప్రతిపక్ష కూటమి ఏర్పాటుకు అవకాశాలను పెంచాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం కాంగ్రెస్‌తో పాటు మిత్రపక్షాల ముందున్న కీలక బాధ్యత. **ఓటు హక్కు బలహీనపడకూడదు**భారత రాజ్యాంగం ప్రతి వయోజన పౌరుడికి ఓటు హక్కును కల్పించింది. కులం, మతం, ప్రాంతం, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరి ఓటుకు సమాన విలువ ఉండాలన్నదే ప్రజాస్వామ్య స్ఫూర్తి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే పరిస్థితులు ఏర్పడితే అది ప్రజాస్వామ్య మూల సూత్రాలకే విఘాతం కలిగించినట్లవుతుంది. ఎన్నికల సంఘం తన అధికార పరిధిని దాటి కొత్త నిబంధనలు లేదా విధానాల ద్వారా ఓటర్ల హక్కులకు భంగం కలిగించకూడదన్నది విపక్షాల ప్రధాన వాదన. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి అన్యాయంగా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది.**జవాబుదారీతనమే ప్రజాస్వామ్యానికి రక్షణ**ఎన్నికల ప్రక్రియలో ఏవైనా తప్పిదాలు జరిగితే వాటిపై సమగ్ర విచారణ జరగాలి. బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం ప్రజల్లో నిలవాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవిలో కొనసాగడం, రాజీనామా చేయడం కంటే ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడటం మరింత ముఖ్యం.ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలు నిర్వహించడంతో పూర్తయ్యేది కాదు. ప్రతి పౌరుడి ఓటుకు విలువ ఉండాలి. ప్రజల తీర్పు ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ప్రతిఫలించాలి. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఎన్నికల వ్యవస్థ



మోదీ ప్రభుత్వం.. విమర్శలకే పరిమితం!

ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలేవీ? వ్యక్తిగత విమర్శలతో అసలు సమస్యలు పక్కదారి ప్రజాస్వామ్య పరిరక్షణపై రాజకీయ వర్గాల్లో చర్చ



దేశ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. రాబోయే ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు తీవ్రస్థాయికి చేరుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార పక్షాన్ని ప్రశ్నించడం, ప్రభుత్వ విధానాలపై నిలదీయడం ప్రతిపక్షాల బాధ్యత. అదే సమయంలో ప్రజలు లేవనెత్తే సందేహాలకు సమాధానాలు ఇవ్వడం అధికారంలో ఉన్న ప్రభుత్వ బాధ్యత. కానీ ప్రస్తుతం దేశ రాజకీయాల్లో ఈ రెండు బాధ్యతల మధ్య స్పష్టమైన అంతరం కనిపిస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో ఆదివారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ర్యాలీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని విపక్ష నేతలు పిలుపునిచ్చారు.**ప్రశ్నలకు సమాధానాలివ్వాల్సింది పోయి ఎదురుదాడులా?**ప్రతిపక్షాలు ఎన్నికల సంఘం పనితీరుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత ఎంతవరకు ఉంది? అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు? వంటి ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాలని విపక్షాలు కోరుతున్నాయి. అయితే ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం కంటే అధికార పక్షం ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యం ఇస్తోందన్నది ఈ సంపాదకీయం ప్రధానంగా ప్రస్తావిస్తున్న అంశం.**విమర్శలకు రాజకీయ ఆరోపణలే సమాధానమా?** ప్రతిపక్షాల ఆందోళనలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాల్సిన అధికార పక్షం, వాటిని రాజకీయ కుట్రలుగా చిత్రీకరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం, నిరసనల వెనుక విదేశీ శక్తుల ప్రమేయం ఉందని ఆరోపించడం, ఆందోళనలకు విదేశీ నిధులు అందుతున్నాయని వ్యాఖ్యానించడం వంటి అంశాలు రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. పండుగల సమయంలో వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలిగించేలా నిరసనలు చేస్తున్నారంటూ అధికార పక్షం విమర్శలు గుప్పిస్తోంది. అయితే ఈ ఆరోపణలతో ప్రతిపక్షాలు లేవనెత్తిన అసలు సమస్యలకు సమాధానాలు లభిస్తాయా అన్నది కీలకమైన ప్రశ్న.**ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర కీలకం** ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడానికే పరిమితం కావు. ప్రభుత్వ నిర్ణయాలను పరిశీలించడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం వాటి ప్రధాన బాధ్యతలు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశం సరైనదని భావించాల్సిన అవసరం లేదు. అదే సమయంలో వాటిని పూర్తిగా కొట్టిపారేయడం కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఆరోపణల్లో వాస్తవాలు ఉంటే విచారణ జరపాలి. అవి నిరాధారమైనవైతే ఆధారాలతో ఖండించాలి. రాజకీయ విమర్శలకు రాజకీయ విమర్శలే సమాధానంగా మారితే ప్రజలకు ఎదురవుతున్న సందేహాలు మాత్రం అలాగే మిగిలిపోతాయి.**రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతే ముఖ్యం**ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థలపై ప్రజలకు నమ్మకం ఉండటం అత్యంత అవసరం. అధికారంలో ఎవరు ఉన్నా, ప్రతిపక్షంలో ఎవరు ఉన్నా ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగుతుందనే విశ్వాసం ప్రజల్లో కలగాలి. ఓటర్ల జాబితాల సవరణలో చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్న లోపాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలి. అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతపై వచ్చే ప్రశ్నలకు ఆధారాలతో సమాధానాలు చెప్పడం ద్వారా మాత్రమే ప్రజల్లో విశ్వాసాన్ని బలోపేతం చేయగలుగుతారు. **విమర్శలను ఎదుర్కోవడమే పాలన కాదు** ప్రజలు ప్రభుత్వాల నుంచి ఆశించేది అభివృద్ధి, ఉపాధి, విద్య, వైద్యం, ధరల నియంత్రణ, రైతుల సంక్షేమం వంటి అంశాల్లో స్పష్టమైన ఫలితాలు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం, ఆరోపణలు గుప్పించడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రశ్నలు వచ్చినప్పుడు వాటికి వాస్తవాలతో సమాధానాలు ఇవ్వాలి. ప్రజల ఆందోళనలను పట్టించుకుని అవసరమైన మార్పులు చేయాలి. విమర్శలను ఎదుర్కోవడం కంటే విమర్శలకు కారణమైన సమస్యలను పరిష్కరించడమే పాలనలో ముఖ్యమైన బాధ్యత. **ప్రజల విశ్వాసమే ప్రభుత్వాలకు అసలైన బలం** దేశ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పోటీ సహజం. అయితే ఆ పోటీ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే స్థాయికి చేరకూడదు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ సంస్థలను వివాదాల్లోకి లాగకుండా వాటి స్వతంత్రతను కాపాడాల్సిన బాధ్యత అన్ని పార్టీలపైనా ఉంది. ప్రతిపక్షాల ఆరోపణలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వాలి. అదే సమయంలో విపక్షాలు కూడా తమ ఆరోపణలకు తగిన ఆధారాలను ప్రజల ముందు ఉంచాలి. ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించడం కంటే ప్రజలకు సంబంధించిన సమస్యలపై చర్చ జరగాలి.ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం మాత్రమే కాదు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పడం, విమర్శలను స్వీకరించడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం కూడా అంతే ముఖ్యం. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను రాజకీయ ప్రత్యర్థులుగా మాత్రమే చూడకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగంగా గుర్తించాలి. విమర్శలకు ఎదురుదాడులు కాకుండా సమాధానాలు,

ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి పునాది!

ప్రజల చేతిలోనే పాలకులను ఎన్నుకునే అధికారం ప్రతి ఓటుకు సమాన విలువ ఉండాలి ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతమే ప్రజాస్వామ్యానికి అసలైన బలం



ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ప్రాణవాయువు వంటిది. ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునేందుకు, తమకు నచ్చిన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు ఓటు. ఈ హక్కు ద్వారానే సామాన్య పౌరుడు దేశ పాలనలో భాగస్వామి అవుతాడు. ధనికుడు, పేదవాడు, ఉన్నతుడు, సామాన్యుడు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి ఓటుకు సమాన విలువ ఉండటమే ప్రజాస్వామ్య గొప్పతనం. అందుకే ఎన్నికలు కేవలం అధికార మార్పిడికి సంబంధించిన ప్రక్రియ కాదు.. ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయాలు, ఆశయాలకు ప్రతిరూపం.భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందింది. ఇంతటి విస్తృతమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమైన బాధ్యత. ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, ఓటర్ల జాబితాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడటం, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం ఎన్నికల సంఘం బాధ్యత. ఈ ప్రక్రియపై ప్రజలకు నమ్మకం ఉన్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది.**ఓటు హక్కుపై పెరుగుతున్న చర్చ**ఇటీవలి కాలంలో దేశంలో ఓటర్ల జాబితాల సవరణ, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై రాజకీయంగా తీవ్ర చర్చ జరుగుతోంది. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోతున్నాయంటూ ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల ప్రక్షాళనను ఎన్నికల ప్రక్రియలో భాగంగా వివరిస్తోంది. ఈ నేపథ్యంలో అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జాబితాల్లో పేర్లు తొలగించే ముందు సరైన పరిశీలన, సంబంధిత ఓటర్లకు సమాచారం, అభ్యంతరాలు తెలియజేసేందుకు తగిన అవకాశం కల్పించాలి. **రాజకీయాలకు అతీతంగా ఓటు విలువ**ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు అనేక హామీలు ఇస్తుంటాయి. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, విద్య, వైద్యం, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాలను తమ ప్రచారంలో ప్రస్తావిస్తాయి. అయితే ఓటర్లు కూడా అభ్యర్థుల మాటలను మాత్రమే కాకుండా గతంలో వారు చేసిన పనులను పరిశీలించాలి. ప్రజా సమస్యలపై వారి వైఖరి, ప్రజలకు అందుబాటులో ఉండే తీరు, ఇచ్చిన హామీల అమలు వంటి అంశాలను బేరీజు వేసుకుని ఓటు వేయాలి. కులం, మతం, ప్రాంతం, డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలి. **యువ ఓటర్లదే కీలక పాత్ర**దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమైనది. తొలిసారిగా ఓటు హక్కు పొందిన యువత ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు, నిరాధార వార్తలను నమ్మకుండా వాస్తవాలను పరిశీలించాలి. అభ్యర్థుల సామర్థ్యం, వారి విధానాలు, ప్రజా సమస్యలపై వారి నిబద్ధతను అర్థం చేసుకుని ఓటు వేయాలి. యువత ఎన్నికల్లో చురుగ్గా పాల్గొన్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలో కొత్త ఆలోచనలు, మార్పులకు అవకాశం ఏర్పడుతుంది. **ఎన్నికల సంఘం బాధ్యత మరింత కీలకం**ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. అధికారంలో ఉన్న పార్టీకి కానీ, ప్రతిపక్షాలకు కానీ అనుకూలంగా వ్యవహరిస్తోందనే అనుమానాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టాలి. ఓటర్ల జాబితాల రూపకల్పన నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో పారదర్శకత ఉండాలి. ఎన్నికల అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాజకీయ పార్టీలు చేసే ఆరోపణలకు ఆధారాలతో సమాధానాలు ఇవ్వాలి. ఎన్నికల సంఘంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడటం అత్యంత ప్రాధాన్యమైన అంశం. **ఓటు వేయడం హక్కే కాదు.. బాధ్యత కూడా**చాలామంది ఓటు వేయడాన్ని సాధారణ కార్యక్రమంగా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెంచాల్సిన అవసరం ఉంది. ఎన్నికల రోజున సెలవుగా భావించి కాలక్షేపం చేయకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఒక్క ఓటుతోనే ఫలితాలు మారిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అందువల్ల ప్రతి ఓటరు తన ఓటు విలువను గుర్తించాలి. ఓటు వేయకపోవడం ద్వారా మంచి పాలనను కోరుకునే హక్కును బలహీనపరచకూడదు. ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కావాలంటే ఓటు వేయడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా భావించాలి.**ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత**ఎన్నికల్లో గెలుపోటములు సహజం. ఒక పార్టీ గెలుస్తుంది, మరో పార్టీ ప్రతిపక్షంలో కూర్చుంటుంది. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రం అందరికీ సమానంగా ఉంటుంది. ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మార్చకుండా అన్ని పార్టీలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజల తీర్పును గౌరవించాలి. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా

సంతాన ప్రదాత సుబ్రమణ్య స్వామి- మంగళవారం ఇలా పూజిస్తే కుజ, నాగ దోషాలు మాయం!



జ్యోతిష్య శాస్త్రం ప్రకారం కుజ గ్రహానికి అధిపతి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి. జాతకరీత్యా కుజ గ్రహ అనుకూలత లోపించిన సమయంలో వివాహం, సంతానం విషయంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ గ్రహానికి అధిపతియైన సుబ్రహ్మణ్యుని ఆరాధించడం వలన కుజ గ్రహం అనుకూలించి ఇబ్బందులు తొలగుతాయి. ఈ అంశానికి సంబంధించి మరింత సమాచారం విపులంగా తెలుసుకుందాం.

అనేక నామాలు కానీ కుమారుడు ఒక్కడే!

స్కంద పురాణం, శివ మహాపురాణం ప్రకారం, కుమారస్వామి జన్మించిన విధానాన్నిబట్టి ఆయనకి అనేక నామాలు ఏర్పడ్డాయి. ఈ కారణంగానే కుమారస్వామి జన్మించిన మార్గ శిర శుద్ధ షష్ఠి కుమార షష్ఠిగా, సుబ్రహ్మణ్య షష్ఠిగా, స్కంద షష్ఠిగా, కార్తికేయ షష్ఠిగా వ్యవహరించబడుతోంది. దక్షిణాదిన కొన్ని ఆలయాల్లో ప్రధాన దైవంగా అనుగ్రహించే స్వామి, మరికొన్ని క్షేత్రాల్లో పరివార దేవతగా కొలువుదీరి కనిపిస్తూ ఉంటాడు. కొన్నిచోట్ల శక్తి ఆయుధాన్ని ధరించి బాలుడి రూపంలో దర్శనమిస్తాడు. మరికొన్ని చోట్ల సర్పరూపంలో పూజలందుకుంటూ ఉంటాడు.సంతాన ప్రదాతసుబ్రహ్మణ్యస్వామిని పూజించడం వల్ల సర్పదోషం తొలగిపోయి సంతానం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. బహుశా అందువల్లనే ఏమో కుమారస్వామి ఆలయాలు మహిళా భక్తులతో సందడిగా కనిపిస్తూ ఉంటాయి. ఇందుకు నిదర్శనంగా ఉన్న ఓ కథను ఇక్కడ ప్రస్తావించుకుందాం.

కుమారునికి జ్ఞానబోధ చేసిన పార్వతి

ఒక రోజు పార్వతి, పరమేశ్వరులను దర్శించడానికి అనేక మంది తపోధనులు, మహర్షులు, ఋషులు కైలాసానికి వస్తారు. ఆ వచ్చిన వారిలో దేహ భ్రాంతి లేని కొందరు దిగంబర ఋషులు ఉండటంతో సుబ్రమణ్య స్వామి వారిని చూసి హేళనగా నవ్వాడు. అప్పుడు జగన్మాత పార్వతీదేవి పుత్రుని మందలించి, మర్మాంగాలు సృష్టి వృద్ధి కోసం సృష్టించినవని, మానవ జాతికి జన్మస్థానాలు అని తెలియచెప్పింది.

సర్పరూపం దాల్చిన సుబ్రహ్మణ్యుడు

తల్లి జ్ఞానబోధతో సుబ్రమణ్య స్వామి సర్ప రూపం దాల్చాడు. మానవ శరీరంలో సంతానాన్ని కలిగించే జీవకణాలు సర్పాకారంలో ఉంటాయనే విషయం మనకు విదితమే! ఆ తర్వాత సుబ్రమణ్య స్వామి వాటికి అధిపతి అయాడు. అందువల్లే జీవకణాలకు అధిపతి అయిన సుబ్రమణ్య స్వామిని పూజిస్తే సంతానం లేని దంపతులకు సంతానం కలుగుతుందని పురాణోక్తి!

సుబ్రహ్మణ్య షష్ఠి వ్రతం:

సుబ్రహ్మణ్య స్వామి జన్మించిన మార్గశిర శుద్ధ షష్ఠి రోజున ఉపవాస దీక్షను చేపట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామిని ఆరాధిస్తారు. ఆలయానికి వెళ్లి స్వామివారికి పూజాభిషేకాలు జరిపిస్తారు. పుట్టలో పాలు పోసి, బెల్లం, అరటిపండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. సంతానం కోసం సుబ్రహ్మణ్య షష్ఠి రోజున సుబ్రహ్మణ్యస్వామిని తప్పకుండా స్తుతించాలని ఆధ్యాత్మిక గ్రంథాలు కూడా చెబుతున్నాయి.

నాగదోషం – కుజదోష నివారణ

సుబ్రమణ్య స్వామికి, సర్పాలకి అత్యంత దగ్గరి సంబంధం ఉంది. చాలా చోట్ల స్వామివారిని సర్ప రూపంలో పూజిస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం జాతకంలో నాగదోషం, సర్పదోషం లేదా కాలసర్ప దోషం ఉంటే సంతాన లేమి కలుగుతుంది. సుబ్రహ్మణ్యస్వామిని పూజించడం వల్ల ఈ దోషాలు తొలగిపోతాయని జ్యోతిష్య శాస్త్ర పండితులు స్పష్టం చేస్తున్నారు.

కలియుగ ప్రత్యక్ష దైవం:

కుమారస్వామిని భక్తితో కొలిస్తే వంశాభివృద్ధి జరుగుతుందని, పుట్టే పిల్లలు కూడా కుమార స్వామి వారిలాగే తేజస్సుతో, బుద్ధిబలంతో ఉంటారని నమ్మకం.మంగళవారం సుబ్రహ్మణ్యుని ఎందుకు ప్రత్యేకం?కుజ గ్రహానికి అంగారక గ్రహమని, మంగళ గ్రహమని కూడా పేరు ఉంది. వారాలలో మంగళవారానికి కుజుడు అధిపతి. ఇక కుజ గ్రహానికి అధిపతి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి. అందుకే సుబ్రహ్మణ్యుని ఆరాధనకు మంగళవారం అత్యంత శ్రేష్ఠమైనది. ఈ రోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి దానిమ్మ పండు రసంతో అభిషేకం చేసి, ఎరుపు రంగు వస్త్రాన్ని సమర్పించి, ఎర్రని వత్తులతో ఎర్ర చందనం నూనెతో దీపారాధన చేసి, ఎర్రని పువ్వులతో అర్చించి, ఎరుపు రంగు పండ్లను, ప్రసాదాలను నివేదిస్తే స్వామి సంతోషించి సంతాన భాగ్యాన్ని ప్రసాదిస్తాడని విశ్వాసం.

మీ భార్య లేదా భర్త ప్రవర్తనలో "మార్పులు" వచ్చాయా? - రిలేషన్‌లో మూడో వ్యక్తి ఉన్నట్లేనట!



ఎప్పుడు, ఎక్కడ, ఎవరి మీద పుడుతుందో చెప్పలేని భావం 'ప్రేమ'. ఈ లవ్? భార్యాభర్తల మధ్య ఉంటే వాళ్ల బంధం కలకాలం నిలిచి ఉంటుంది. కానీ ప్రేమ పేరుతో మూడో వ్యక్తిపై కలిగే వ్యామోహం చాలా జంటల మధ్య చిచ్చు పెడుతుంది. దీని కారణంగానే విడాకులు ఇచ్చుకోవడం, ఒకరిని ఒకరు చంపుకోవడం వంటివి ప్రస్తుత సమాజంలో ఎక్కువయ్యాయి. అయితే ప్రతి చిన్న విషయానికీ భాగస్వామిపై అనుమానం పెంచుకోకుండా.. వారు చేసే కొన్ని పనులు, ప్రవర్తన ఆధారంగా వారి జీవితంలో మూడో వ్యక్తి ఉన్నారో? లేదో? గుర్తించవచ్చంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అదెలాగో ఇప్పుడు చూద్దాం.ప్రతిదీ రహస్యమేనా?: భార్యాభర్తల మధ్య ఎలాంటి రహస్యాలూ ఉండకూడదంటుంటారు. ఎందుకంటే ప్రతి విషయం గురించి ఇద్దరికీ తెలిస్తేనే అనుమానాలకు తావు లేకుండా అన్యోన్యంగా ముందుకు సాగుతారు. అయితే ఉన్నట్లుండి తమ పార్ట్?నర్? ప్రవర్తనలో మార్పులు ఏమైనా వచ్చినా, ప్రతీ విషయంలో రహస్యంగా ప్రవర్తించినా అనుమానించడంలో తప్పు లేదని చెబుతున్నారు నిపుణులు.ఆ చిరాకు మీపై రుద్దితే..!: దాంపత్య బంధంలో చిరాకు, పరాకులు సహజం. ఈ క్రమంలోనే కొన్నిసార్లు ఒకరిపై ఒకరు చిరాకు పడటం, కాసేపయ్యాక కలిసిపోవడం.. ఇది సహజంగా జరిగే ప్రాసెస్?. అయితే అలా కాకుండా భార్యా/భర్త కనిపిస్తే చిరాకు పడడం, లవర్? కనిపించక పోయినా, మాట్లాడకపోయినా.. ఆ చిరాకునూ మీపై రుద్దడం, ఇలా ఎటుతిరిగీ మిమ్మల్ని ఓ దోషిగా చిత్రీకరించాలన్న ఉద్దేశంతో మీపై లేనిపోని నిందలు వేయడం, బాధపెట్టడం చేసినట్లయితే.. అలర్ట్? కావాలంటున్నారు. ఎందుకంటే మీ భాగస్వామి మిమ్మల్ని వదిలించుకోవాలని చూస్తున్నారనడానికి ఇవి సంకేతమంటున్నారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు.. మీ పార్ట్‌నర్? విషయంలో ఏమైనా అనుమానంగా అనిపిస్తే దాన్ని నివృత్తి చేసుకొని అడుగు ముందుకేయడం మంచిదంటున్నారు.పదే పదే తన ప్రస్తావనే!: భార్యాభర్తలంటే.. ఒకరిలో ఒకరికి నచ్చిన అంశాలు, పిల్లల భవిష్యత్తు, ఆఫీసు విషయాలు, రొమాంటిక్? మాటలు మాట్లాడుకోవాలి. అలాకాకుండా సమయం సందర్భం లేకుండా, ప్రస్తావన వచ్చినా, రాకపోయినా పార్ట్‌నర్? మరో వ్యక్తి గురించి పదే పదే మాట్లాడుతున్నా, వారిలోని మంచి విషయాలు చెబుతూ ఎమోషన్? అయినా, ఆ వ్యక్తి పట్ల ప్రత్యేకమైన ఆసక్తి ఉందేమోనని అనుమానించడంలో తప్పు లేదంటున్నారు. మిమ్మల్ని దూరం పెడుతూ: అప్పటిదాకా ప్రతి విషయంలో మీకు, మీ నిర్ణయాలకు విలువ ఇచ్చినవారు.. సడెన్?గా దూరం పెట్టినప్పుడు అనుమానం రావడం కామన్?. ముఖ్యంగా ఫైనాన్స్? విషయాల్లో గోప్యత పాటించడం, కీలక విషయాల్లో సైతం నిర్ణయం అడగక పోవడం, కలిసి సమయం గడుపుదామని ఆసక్తి చూపినా ఇంట్రస్ట్? చూపించకపోవడం, ఏకాంతంగా ఉండాల్సిన సమయంలోనూ దూరం పెట్టడం వంటి సందర్భాలు మీకంటే మరో వ్యక్తికి ప్రాధాన్యమిస్తున్నారనడానికి సంకేతంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు.నిజమా? కాదా?: పైన చెప్పిన సంకేతాల ద్వారా పార్ట్‌నర్? వేరే రిలేషన్‌షిప్‌లో ఉన్నారేమోనని అనుమానం రావడం సహజమే. అయితే వెంటనే ఈ విషయాల గురించి ఆందోళన చెందకుండా.. ముందుగా మీకు వచ్చిన అనుమానం నిజమా? కాదా? అనేది తేల్చుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఏ విషయాలు తెలుసుకోకుండా నేరుగా భాగస్వామితో గొడవకు దిగితే, అవతలి వ్యక్తిది తప్పు లేకపోతే.. మీదే పొరపాట అవుతుందని, పైగా దీనివల్ల ఇద్దరి మధ్య దూరం మరింత పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో భాగస్వామిపై అనుమానంగా ఉన్నప్పటికీ.. మనసును కుదుటపర్చుకొని ఇద్దరూ కలిసి మాట్లాడుకునే ప్రయత్నం చేయాలంటున్నారు. ఈ క్రమంలో మిమ్మల్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో, మూడో వ్యక్తి గురించి ఎఅప్పటిదాకా ప్రతి విషయంలో మీకు, మీ నిర్ణయాలకు విలువ ఇచ్చినవారు.. సడెన్?గా దూరం పెట్టినప్పుడు అనుమానం రావడం కామన్?. ముఖ్యంగా ఫైనాన్స్? విషయాల్లో గోప్యత పాటించడం, కీలక విషయాల్లో సైతం నిర్ణయం అడగకపోవడం, కలిసి సమయం గడుపుదామని ఆసక్తి చూపినా ఇంట్రస్ట్? చూపించకపోవడం, ఏకాంతంగా ఉండాల్సిన సమయంలోనూ దూరం పెట్టడం వంటి సందర్భాలు మీకంటే మరో వ్యక్తికి ప్రాధాన్యమిస్తున్నారనడానికి సంకేతంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు.నిజమా? కాదా?: పైన చెప్పిన సంకేతాల ద్వారా పార్ట్‌నర్? వేరే రిలేషన్‌షిప్‌లో ఉన్నారేమోనని అనుమానం రావడం సహజమే. అయితే వెంటనే ఈ విషయాల గురించి ఆందోళన చెందకుండా.. ముందుగా మీకు వచ్చిన అనుమానం నిజమా? కాదా? అనేది తేల్చుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఏ విషయాలు తెలుసుకోకుండా నేరుగా భాగస్వామితో గొడవకు దిగితే, అవతలి వ్యక్తిది తప్పు లేకపోతే.. మీదే పొరపాట అవుతుందని, పైగా దీనివల్ల ఇద్దరి మధ్య దూరం మరింత పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో భాగస్వామిపై అనుమానంగా ఉన్నప్పటికీ.. మనసును కుదుటపర్చుకొని ఇద్దరూ కలిసి మాట్లాడుకునే ప్రయత్నం చేయాలంటున్నారు. ఈ క్రమంలో మిమ్మల్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో, మూడో వ్యక్తి గురించి ఎఅప్పటిదాకా ప్రతి విషయంలో మీకు, మీ నిర్ణయాలకు విలువ ఇచ్చినవారు.. సడెన్?గా దూరం పెట్టినప్పుడు అనుమానం రావడం కామన్?. ముఖ్యంగా ఫైనాన్స్? విషయాల్లో గోప్యత పాటించడం, కీలక విషయాల్లో సైతం నిర్ణయం అడగకపోవడం, కలిసి సమయం గడుపుదామని ఆసక్తి చూపినా ఇంట్రస్ట్? చూపించకపోవడం, ఏకాంతంగా ఉండాల్సిన సమయంలోనూ దూరం పెట్టడం వంటి సందర్భాలు మీకంటే మరో వ్యక్తికి ప్రాధాన్యమిస్తున్నారనడానికి సంకేతంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు.నిజమా? కాదా?: పైన చెప్పిన సంకేతాల ద్వారా పార్ట్‌నర్? వేరే రిలేషన్‌షిప్‌లో ఉన్నారేమోనని అనుమానం రావడం సహజమే. అయితే వెంటనే ఈ విషయాల గురించి ఆందోళన చెందకుండా.. ముందుగా మీకు వచ్చిన అనుమానం నిజమా? కాదా? అనేది తేల్చుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఏ విషయాలు తెలుసుకోకుండా నేరుగా భాగస్వామితో గొడవకు దిగితే, అవతలి వ్యక్తిది తప్పు లేకపోతే.. మీదే పొరపాట అవుతుందని, పైగా దీనివల్ల ఇద్దరి మధ్య దూరం మరింత పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో భాగస్వామిపై అనుమానంగా ఉన్నప్పటికీ.. మనసును కుదుటపర్చుకొని ఇద్దరూ కలిసి మాట్లాడుకునే ప్రయత్నం చేయాలంటున్నారు. ఈ క్రమంలో మిమ్మల్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో, మూడో వ్యక్తి గురించి ఎఅప్పటిదాకా ప్రతి విషయంలో మీకు, మీ నిర్ణయాలకు విలువ ఇచ్చినవారు.. సడెన్?గా దూరం పెట్టినప్పుడు అనుమానం రావడం కామన్?. ముఖ్యంగా ఫైనాన్స్? విషయాల్లో గోప్యత పాటించడం, కీలక విషయాల్లో సైతం నిర్ణయం అడగక ప

శ్రీనివాస నగర్ కాలనీలో అభివృద్ధి పనులు

సొంత నిధులతో రోడ్ల శుభ్రత, 12 వీధి దీపాల ఏర్పాటు





నవంబర్ 3 గండిపేట

శ్రీనివాస నగర్ కాలనీ సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా శ్రీనివాస నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు ముఖ్యమైన పనులు చేపట్టారు. కాలనీలోని వీధుల్లో మట్టి పేరుకుపోవడంతో స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన అసోసియేషన్ సభ్యులు తమ సొంత నిధులతో రోడ్లన్నింటినీ శుభ్రం చేయించారు.అదేవిధంగా, రాత్రి వేళల్లో వీధుల్లో వెలుతురు సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులతో 12 కొత్త వీధి దీపాలను కొనుగోలు చేసి ఏర్పాటు చేశారు. ఈ చర్యలతో కాలనీలో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు, రాత్రివేళల్లో నివాసితులకు మెరుగైన వెలుతురు సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

వీధి దీపాల ఏర్పాటులో స్వయంగా పాల్గొని సహకరించిన స్ట్రీట్ లైట్స్ సిబ్బంది శ్రీ సురేష్, శ్రీ శ్రవణ్‌లకు శ్రీనివాస నగర్ కాలనీవాసుల తరఫున అసోసియేషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.కాలనీ అభివృద్ధి, ప్రజల సౌకర్యాల మెరుగుదలే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని శ్రీనివాస నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలిపారు.

ఖానాపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జనతా ట్రస్ట్ చైర్మన్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి




ఖానాపురం, నవంబర్ 3 :

జనతా ట్రస్ట్ చైర్మన్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా ట్రస్ట్, బంధన్ హాస్పిటల్స్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నాయి.ఈ నెల 4వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఖానాపురంలోని పెద్దిరెడ్డి రంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ వైద్య శిబిరం జరగనుంది.బంధన్ హాస్పిటల్స్ వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, పల్మనాలజీ, గైనకాలజీ, డెంటల్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, క్రిటికల్ కేర్ తదితర విభాగాల్లో వైద్య సేవలు అందించనున్నారు.అలాగే శంకర కంటి ఆసుపత్రి నిపుణులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు అర్హులైన వారికి కళ్లద్దాలు అందజేయనున్నారు.ఖానాపురం మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య సేవలను పొందాలని నిర్వాహకులు కోరారు.

123వ డివిజన్ కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన వినయ్ కుమార్!

సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక



నవంబర్ 3 గండిపేట

123వ డివిజన్‌కు చెందిన వినయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ప్రస్తుత ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తితో పాటు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంపై ఉన్న అభిమానంతోనే తాను బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వినయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రావులకోళ్ళ నాగరాజ్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, బండ్లగూడ, శాంతి కుమార్ భారత రాష్ట్ర సమితి కార్యదర్శి బండ్లగూడ జాగిర్

జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి పల్నాటి యాదయ్య

షాద్ నగర్,నవంబర్03:

బిసి హక్కుల సాధన సమితి కొందుర్గు జిల్లేడు చౌదరిగుడా మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశం రామచంద్రపూర్ లో కాళపూరం బాల్ రాజ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య మాట్లాడుతు భారతదేశంలో 50శాతం ఉన్న బీసిలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అని విమర్శించారు వెంటనే జన కులగణన చేపట్టి బీసీ లందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు షెడ్యూల్ జీఓ నెంబర్ 9ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి అని కోరారు కొన్ని కులాలకు నేటికీ కులవివక్ష అంటరానితనం ఉందన్నది అని ఆవేదన వ్యక్తం చేశారు బీసీలలో అట్టడుగు వర్గాలు సంచార జాతులు అనేకం ఉన్నాయని కూడు గూడు గుడ్డ సమాజంలో గౌరవం నోచుకోకపోవడం కడుసోచనీయమని అన్నారు. తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిడిక్లరేషన్ బహిరంగ సభ పెట్టి బీసీల



ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి నేడు బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు ఇకనైనా ప్రభుత్వాలు 50 శాతం ఉన్న జనాభా ప్రాతిపదికన బీసీ లందరికీ తగిన ప్రాధాన్యత ఇచ్చి బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన మంత్రివర్గంలో బీసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం తోడుపాటి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాలను కోరారు లేనియెడల బీసీలు అందరూ ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తిరగబాటు తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య సిపిఐ జిల్లేడు చౌదరిగుడా మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, కొందుర్గు మండల కార్యదర్శి భాగళ నరసింహ పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది కొందుర్గు మండల అధ్యక్షులుగా సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు యాదమ్మ మండల ప్రధాన కార్యదర్శి భూపాల్ మండల సహాయ కార్యదర్శి ఎం మల్లేష్ కోశాధికారి సి సురేష్ జిల్లేడు చౌదరిగుడా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్ భాస్కర్ ప్రధాన కార్యదర్శిగా కాళ్ళ పురం బాలరాజు యాదవ్ ఉపాధ్యక్షులుగా యాదయ్య కార్యదర్శిగా వీరేశం కోశాధికారిగా కే మల్లేష్ తో పాటు మరో పదకొండు మందిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటయ్య శంకరయ్య రాములు పాల్గొన్నారు.

శాస్త్రీయ ప్రచారానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయం

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి

వరంగల్ నవంబర్ 3 :

శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల మేధస్సు, సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సమాజహితానికి సంబంధించిన కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తానని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక కార్యకర్తలకు సహకరించి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ వివరాలను జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు జి. సుధాకర్ వెల్లడిస్తూ పాఠశాల స్థాయి పోటీలు నవంబర్ 12న, మండల స్థాయి పోటీలు నవంబర్ 21న, జిల్లా



స్థాయి పోటీలు నవంబర్ 28న నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 11, 12, 13 తేదీల్లో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అన్ని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించే ఈ సృజనాత్మకత సంబరాలకు పూర్తి సహకారం అందిస్తామని జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, సీఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సుధాకర్ , జిల్లా మాజీ అధ్యక్షుడు మోతె ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాక శ్రీనివాస్, వరంగల్ మండల కన్వీనర్, రిసోర్స్ పర్సన్ సురేష్, నర్సంపేట మండల కన్వీనర్, జిల్లా కోశాధికారి బూరుగు నవీన్, నల్లబెల్లి మండల కన్వీనర్ శ్రీధర్, రాయపర్తి మండల కన్వీనర్ కరుణాకర్, గీసుకొండ మండల కన్వీనర్, సామాజిక న్యాయ విభాగం కన్వీనర్ నీలాద్రి, దుగ్గొండి మండల కన్వీనర్ రాజయ్య, వర్ధన్నపేట కన్వీనర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.అలాగే ఖానాపురం మండలం దబ్బీర్ పేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల వేదికగా ఖానాపురం మండల విద్యాశాఖ అధికారి బి. వెంకట్రామ్ చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సుధాకర్, జిల్లా సోషల్ మీడియా విభాగం కన్వీనర్ ఎల్. కిష్టయ్య, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. మదన్, ఎల్ .లింగారెడ్డి,ఎల్ లింగమూర్తి,టి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలతో 123వ డివిజన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

- పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- జీహెచ్ఎంసీ ఎస్ఈ నరేందర్ గౌడ్



నవంబర్ 3 గండిపేట ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ 123వ డివిజన్ (హైదర్షాకోట్) పరిధిలోని పలు కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ



ఎస్ఈ నరేందర్ గౌడ్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను పరిశీలించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇటీవల ఆయా కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, అవసరమైన పనులకు ఎస్టిమేషన్లు సిద్ధం చేసి అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఎస్ఈ నరేందర్ గౌడ్ శివ సాయి నగర్‌లో పార్కు అభివృద్ధి పనులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిధిలో నూతన పార్కు ఏర్పాటు, శివ సాయి నగర్ లైన్-5, సాయి వాల్మీకి నగర్‌లో పెండింగ్ పనులు, తిరుమల హిల్స్ కాలనీలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కాలనీవాసులు ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.సమస్యల పరిష్కారానికి అవసరమైన పనుల అంచనాలను త్వరగా సిద్ధం చేసి, నిధుల కేటాయింపు, సంబంధిత ప్రక్రియలు పూర్తయిన అనంతరం అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్ఈ నరేందర్ గౌడ్ హామీ ఇచ్చారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరీష్ గౌడ్, రమేష్ గౌడ్, కోశాధికారి కృష్ణ అగర్వాల్, మోహన్, పరమేష్, తిరుపతి, చిట్టిబాబు, వినోద్, శారద, బాహుబలి వినయ్, దిలీప్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

టీజీస్పడీసీల్ చీఫ్ ఇంజనీర్ రమేష్ కు వినతి గుబ్బల లక్ష్మి నారాయణ

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం (నవంబర్ 3) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మంగళవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సబ్ స్టేషన్ విద్యుత్ కార్యాలయంలొ చీఫ్ ఇంజనీర్ రమేష్ కు గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరు వెంకట శేషా చారి, వెంకట, శ్యామ్ లు వినతిపత్రం ఇచ్చారు.ఎస్సార్ నాయక్ నగర్ లో తరచూ కరెంటు అంతరాయం ఏర్పడుతున్న నేపద్యంలో పాత విద్యుత్ లైన్ల స్థానంలో పవర్ కండీషనర్ కేబుల్ ను ఏర్పాటు చేయించి ట్రాన్స్ఫార్మర్ల వద్ద క్రమం తప్పకుండా మెయింటినెన్స్ చేయవలసినదిగా విజ్ఞప్తి చేసిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి, మాజీ ప్రధాన కార్యదర్శి వెంకట శ్యాం లు,గాలి లేదా వర్షం వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఉన్న పాత మెటల్ వైర్లు చెట్లు కొమ్ములకు తగలడం వల్ల తరచూ విద్యుత్ గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. లైన్లు గత నలభై సంవత్సరాల క్రితం వేశారు కాబట్టి కొత్త లైన్లు వేయాలని కోరుచున్నాము గతంలో ఉన్న యస్ ఈ, డిఇ మరియు ఏడిఈ కి కూడా సమస్యపై వినతిపత్రం ఇచ్చారు అలాగే ఇక్కడ ఉన్న



అధికారులకు కూడా ఇవ్వడం జరిగింది. దీనిపై దృష్టి సారించి ఏబీ కేబుల్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నామని అలాగే ట్రాన్స్ఫార్మర్ల దగ్గర తరచూ మెయింటినెన్స్ అయ్యేవిధంగా చూడాలని కోరుచున్నాము. కరెంటు వర్షం వచ్చినప్పుడల్లా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి స్పందించిన చీఫ్ ఇంజనీర్ రమేష్, మేడ్చల్ ఎస్ ఈ, సూపర్డెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, మరియు డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ , అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్ వీరేశం,ఏ ఈ కృష్ణ సమక్షంలో ఎస్ ఆర్ నాయక్ నగర్ కు ప్రత్యేకంగా లైన్ ఏర్పాటు చేస్తామని రానున్న రోజుల్లో ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా చూస్తామని తాత్కాలికంగా మెయింటెనెన్స్ చర్యలు చేపడతామని చీఫ్ ఇంజనీర్ రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరి వెంకట శేష చారి ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ గుబ్బల లక్ష్మీనారాయణ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మాజీ ఏరియా కమిటీ సభ్యులు వెంకట శ్యామ్ ఎస్ఆర్ నాయక్ నగర్ మాజీ జనరల్ సెక్రెటరీ, కామేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేది లేదు కలెక్టర్

కలెక్టర్ ప్రతిమ సింగ్

- పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా తాసిల్దారు లు చిత్తశుద్ధితో పని చేయాలి
- రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి రీ సర్వే లక్ష్యం
- భూముల రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- భూ సర్వే వివరాలు పరిశీలనలో నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తున్న వెల్దుర్తి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను
- ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- తాసిల్దార్ లు క్షేత్రస్థాయిలో ఉండాలి మీ మండలాల్లో సర్వే పై సమగ్ర అవగాహనతో ఉండాలి



నర్సాపూర్ నవంబర్03: రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేది లేదని పారద ర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా తాసిల్దారు చిత్త శు ద్ధితో పని చేయాలి భూముల రీ సర్వే ప్రక్రి యలో నిర్లక్ష్యాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ ప్రతి మసింగ్ తాసిల్దారులను హెచ్చరించారు.మంగ ళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో భూదార్, ల్యాండ్ రీ సర్వే, ధాన్యం కొనుగోలు,త్రిబుల్ ఆర్ పజావాణి పెండింగ్ సమస్యలు, సంబంధి త రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు తాసిల్దారుల తో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ ప రమైన అంశాలలో పక్కా ప్రణాళికతో పారదర్శ క రెవిన్యూ పాలన లక్ష్యంగా ముందుకు పోతు న్నామన్నారు. రెవెన్యూ సేవలలో ఆలస్యాన్ని స హించేది లేదని, ప్రజల సమస్యలను త్వరితగ తిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించా రు..భూముల సమగ్ర రీ-సర్వే భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరియు భూ రికార్డుల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వే ప్ర క్రియను మెదక్ జిల్లాలో క్షేత్రస్థాయిలో పటిష్టం గా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. -సర్వే లక్ష్యాలు, ప్రక్రియ, రైతు లకు కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరి ంచి వారి సహకారం పొందాలని సూచించారు. భూరీ సర్వే విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబో మని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహి ంచేటప్పుడు తప్పనిసరిగా రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సరి హద్దుల గుర్తింపు జరపాలి.అని చెప్పారు విధు ల్లో నిర్లక్ష్యం వహించే తాసిల్దారుల దగ్గర నుండి మండల సర్వేయర్లు లేదా లైసెన్స్‌డ్ సర్వేయర్లపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు.

ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి భూభాగానికి 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య అయిన భూదారి నెంబర్ను కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు రీ-సర్వే ఆ ధారంగా భూదార్ నెంబర్, ల్యాండ్ బేస్డ్ మ్యాప్ అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఫోర్జరీలకు తావులేకుండా పక్కాగా రికార్డులు రూపొందుతా యని స్పష్టం చేశారు.పెండింగ్ కోర్టు కేసులు - రెవెన్యూ వివాదాలు వివిధ కోర్టుల్లో మరియు ట్రిబ్యునళ్లలో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల కేసులకు సంబంధించి రెవెన్యూ అధికారులు త గిన రికార్డులతో కౌంటర్ అఫిడవిట్లను సకాలం లో దాఖలు చేయాలని ఆదేశించారు. ముఖ్యం గా అటవీ మరియు రెవెన్యూ శాఖల మధ్య సరి హద్దు వివాదాలు ఉన్న భూములపై జాయింట్ ఫీల్డ్ సర్వేలు నిర్వహించి, శాస్త్రీయ పద్ధతిలో సరిహద్దులను ఖరారు చేయాలని స్పష్టం చేశా రు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అ ర్హులైన పేదలకు జీవో 58 కింద ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించా రు. క్షేత్రస్థాయి పరిశీలనను క్షుణ్ణంగా పూర్తి చే సి, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిజమై న లబ్ధిదారుల దరఖాస్తులను మాత్రమే ఆమో దించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశిం చారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తహసీల్దా ర్లు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, నిర్దేశిత గడువులోగా రీ-సర్వే మరియు రికారు ల ప్రక్షాళన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సర్వే ద్వారా ప్రతి భూ మికి భూదార్ నంబర్ కేటాయించడంతో పాటు ఎల్‌బీఏం ద్వారా భూముల హక్కులు, సరిహద్దు లకు స్పష్టత ఏర్పడుతుందని తెలిపారు. భూము లు రిసర్వే జరిగేటప్పుడు తాసిల్దార్లు తప్పనిసరి గా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సర్వే టీ మ్స్ సర్వే చేస్తున్న విధానాన్ని తప్పనిసరిగా పరి శీలించాలని భూముల రీ సర్వే రైతుల సమక్షం లోనే చేపట్టే విధంగా చూడాలన్నారు. క్షేత్రస్థా యిలో రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలనకు వెళ్ళినప్పుడు వెల్దుర్తి మండల తాసిల్దార్ సర్వే నిర్వహణ తీరు తెలియకపోవ డం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ చర్యలు తీ సుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్‌ను ఆదేశిం చారు.సర్వే సెటిల్‌మెంట్ తర్వాత భూముల క్రయ విక్రయాలు పారదర్శకంగా సాగేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సర్వే పూర్తయిన తర్వాత పట్టాదారు పాసుపుస్తకాలు, పహణీ ఎ త్రాలు మరింత... సులభం అవుతాయని చెప్పా రు. అంతకుముందు భూదార్ ,రీ సర్వే ప్రక్రి యపై క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అనుభవా లను వారి మాటలలో స్వయంగా తెలుసుకున్నా రు.ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అ ర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం జీవో 58 కింద వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిం చి, అనర్హుల చేతుల్లోకి ప్రభుత్వ భూములు పోకుండా జాగ్రత్త వహించాలని, నివేదికలను త్వరగా సమర్పించాలని తహసీల్దార్లను ఆదేశిం చారు.ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫి ర్యాదులపై తహసీల్దార్లు తక్షణమే స్పందించా లని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రెవె న్యూ యంత్రాంగం జవాబుదారీతనంతో పనిచే యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి పెండింగ్ సమస్యలపై ప్రతిఘటన పరిష్కరించా లన్నారు, త్రిబుల్ ఆర్ సమస్యలపై తాసిల్దార్లతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ధాన్యం కొనుగో లు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని ప్రస్తుతం జిల్లాలో 530 సెంటర్లు ప్రారంభించా ల్సి ఉండగా 280 సెంటర్స్ ప్రారంభించామన్నా రు 14 సెంటర్ల నుండి 412 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నా రు.ల్యాండ్ అక్విజిషన్ లక్ష్యాలను పూర్తి చేయాలి అన్నారు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ ట్రైనీ కలెక్ట ర్ మహమ్మద్‌శ్రీఅహ్మద్, ఏడి ల్యాండ్ సర్వే కిష న్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ రామకృ ష్ణ, తూప్రాన్ బావయ్య, సంబంధిత తాసిల్దారు లు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ప్రజలకు శుభవార్త.

- 50 రోజుల్లో చటాన్‌పల్లి ఆర్వోబీ పనులు ప్రారంభం!
- 20ఏ భూసేకరణ నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం.. వారం రోజుల్లో ప్రకటన
- ఎంపీ డీకే అరుణ చొరవతో కదిలిన రైల్వే అధికారులు..
- మూడేళ్లుగా పనులు ఎందుకు నిలిచిపోయాయి?
- ఎమ్మెల్యే శంకర్ సమాధానం చెప్పాలి
- షాద్ నగర్ బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్



ఫరూఖ్ నగర్ మండలం నవంబర్ 03 : నియోజక వర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులకు త్వరలో మార్గం సుగమం కానుంది. మరో 50 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారం భమయ్యే అవకాశం ఉందని రైల్వే అధికారులు వెల్లడించినట్లు బీజేపీ నాయకుడు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కీలకమైన 20ఏ భూసేకరణ నోటిఫికేషన్ ప్రక్రియ వేగవంతమైం ది.అక్టోబర్ 31న భూసేకరణ నోటిఫికేషన్‌కు సంబంధించిన సర్వే నివేదికను రెవెన్యూ అధి కారులు సిద్ధం చేయగా, నవంబర్ 3న రైల్వే అధికారులు రెవెన్యూ శాఖ నుంచి ఆ నివేదికను స్వీకరించి తమ కార్యాలయానికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఎంపీ డీకే అరుణ సూచన మేరకు రైల్వే కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే సేఫ్టీ ప్రాజెక్ట్ అధికారులు కీలక వివరాలు వెల్లడించారని చెప్పారు.వచ్చే వారం రోజుల్లో 20ఏ భూసేకరణ నోటిఫికేషన్ ప్రచురిస్తామని, అనంతరం టెండర్లు పిలిచి 30 రోజుల్లో ప్రక్రి య పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆర్ఎన్‌పీ సీఈవో మురళీకృష్ణ కుమార్ తెలిపినట్లు వెల్లడించారు. గరిష్ఠంగా మరో 50 రోజుల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్‌సీ నంబర్ 28కు సంబంధించి మరో 15 రోజుల్లో సర్వే పూర్తి చేసి, ఆ తర్వాత నెల నుంచి నెలన్నర వ్యవధిలో టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.చటాన్‌పల్లి ఆర్వోబీ పనులు గత మూడేళ్లుగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయ కుడు అన్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే ఈ స మస్యపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రశ్నించా మని, పనులు ఎందుకు నిలిచిపోయాయి? తిరి గి ఎందుకు ప్రారంభించలేకపోయారని నిలదీసి నట్లు గుర్తుచేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టులో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధుల విషయంలో వెనుకడుగు వేసిన నేపథ్యం లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన నిధుల బాధ్యత తీసుకుందని, భూసేకరణ పరి హారాన్ని కూడా కేంద్రం భరించే పరిస్థితి ఏర్ప డిందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని బెదిరించడం సరికాదని, పనుల జాప్యంపై ఎమ్మెల్యే ప్రజలకు సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇటీవల రైల్వే ట్రాక్‌పై ప్రజలు ధర్నా చేసిన విషయం ఎంపీ డీకే అరుణ దృష్టికి వెళ్లడంతో ఆమె ప్రత్యేకంగా స్పందించి అధికారులతో మాట్లాడినట్లు తెలిపా రు. సమస్య పరిష్కారంలో జాప్యానికి గల కార ణాలను తెలుసుకొని, రైల్వే అధికారులతో చర్చి ంచాలని తనను ఆదేశించారని చెప్పారు. గత 60 రోజులుగా 20ఏ సర్టిఫికెట్ కోసం ఎదు రుచూస్తున్నామని రైల్వే అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. చటాన్‌పల్లి ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి కీలక పురోగతి సాధించిన నేప థ్యంలో ఎంపీ డీకే అరుణ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధా నమంత్రి నరేంద్ర మోదీకి షాద్‌నగర్ నియోజ కవర్గ ప్రజల తరపున, బీజేపీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హైదర్ నగర్, నందమూరి నగర్ కాలనీల్లో అధికారులతో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర

- విద్యుత్, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన
- మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత: నార్నె శ్రీనివాసరావు
- త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశం




హైదరాబాద్ నవంబర్ 03

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్, నందమూరి నగర్ కాలనీలలో నెలకొన్న వివిధ రకాల మౌలిక సమస్యల పరి ష్కారం మరియు అభివృద్ధి పనుల వేగవంతం కోసం మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు స్థానిక కాలనీ వాసులు, విద్యుత్, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా కాలనీలలో సుదీర్ఘకాలంగా పరిష్కారా నికి నోచుకోని మంచినీటి సరఫరా లీకేజీలు, సీవరేజ్ డ్రైనేజీ సమస్యలు, కరెంట్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు మరియు రహదా రుల దుస్థితిని అధికారుల బృందంతో కలిసి ఆ యన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భ ంగా పలువురు కాలనీ నివాసులు తమ సమస్య లపై వినతిపత్రాలు అందజేయగా, స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.ప్రాధాన్యతా క్రమంలో పనుల పూర్తి:అనంతరం నార్నె శ్రీనివాసరావు మాట్లాడు తూ... ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందు లను పరిగణనలోకి తీసుకుని, డివిజన్‌లో అత్య వసరం ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్య తగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా శాఖల మధ్య సమన్వయంతో క్షేత్రస్థాయిలో వేగవంత మైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశా రు.ఆదర్శవంతమైన డివిజన్‌గా మార్చేందుకు కృషి:కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన కు ప్రాధాన్యత ఇస్తూ, అన్ని రంగాల్లో డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రజలకు స్వ చ్ఛమైన, పరిశుభ్రమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి నిరంతరం శ్రమిస్తానని, మెరుగైన ప్రజా జీవన ప్రమాణాల కోసం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉం టానని తెలిపారు.

పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో హై దర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా, నియోజకవర్గంలోనే అగ్రగామిగా తీర్చి దిద్దుతా మని ధీమా వ్యక్తం చేశారు.పాల్గొన్న అధికారు ల బృందం:ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ మాధురి, లైన్ మెన్‌కాలీ, జలమండలి మేనేజర్ విలియం ప్రకాష్, సూపర్వైజర్ నరేం ద్ర, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ మరియు స్థానిక కాలనీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మీకు డయాబెటిస్ ఉందా.. అయితే బొబ్బర్లతో ఎన్ని లాభాలో తెలుసా



బొబ్బర్లనే అలసందలు అని కూడా అంటారు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బొబ్బ ర్లలో కొవ్వులు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. పీచు పదార్థం (ఫైబర్) కూడా ఎక్కువ. అందు వల్ల ఇవి స్థూలకాయం లాంటి సమస్యలతో పాటు అనేక అనారోగ్య సమస్యలకు మంచి పరిష్కారం చూపుతాయి. జీర్ణశక్తికి కూడా తోడ్ప డుతాయి. శరీరంలో విషాలను తొలగిస్తాయి. మరి బొబ్బర్లతో ఇంకా ఎలాంటి ఆరోగ్య ప్రయో జనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందా ం..ప్రయోజనాలు అధిక బరువుతో బాధపడే వారికి బొబ్బర్లు మంచి ఉపయోగకరమైన ఆహా రం. బొబ్బర్లలో క్యాలరీలతోపాటు కొవ్వులు కూ డా తక్కువగా ఉండటంవల్ల బరువు తగ్గడానికి తోడ్పడుతాయి. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఫైబర్ అధిక బరువును తగ్గించ డంలో ప్రధానపాత్ర పోషిస్తుంది.మధుమేహుల కు లో-గైసిమిక్ ఇండెక్స్ కలిగిన బొబ్బర్లు చాలా ఆరోగ్యకరం. ఇవి బ్లడ్ షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతాయి.బొ బ్బర్లలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్ పుష్కల ంగా ఉంటాయి. అందుకే వీటిని ఆహారంగా తీసుకోవడంవల్ల పోషకాహార లోపంతో వచ్చే కొన్నిరకాల వ్యాధులు ధరిచేరవు. ఇవి శరీరం లో వైరస్ వ్యాప్తి చెందకుండా హానికర టాక్సిన్స్ ను నివారిస్తాయి.బొబ్బర్లు రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. అంతేగాక హృదయ సంబంధ వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. బొబ్బర్లలోని ఫ్లెవనాయిడ్స్, మినరల్స్, పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యానికి మంచివి.అదేవిధంగా బొబ్బర్లలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణ సంబంధిత సమస్యలను నివారిస్తుంది. మలబద్దకాన్ని నివారించి జీర్ణక్రి యను మెరుగుపరుస్తుంది.

బొబ్బర్లలోని అధిక ప్రొటీన్ కంటెంట్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మరంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది. వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, సి చర్మ కణాలను రక్షిస్తాయి.

డంపింగ్ యార్డ్ రహిత జవహర్‌నగరే లక్ష్యం: అఖిలపక్షం ఐక్య ఘోష

- దుర్వాసన, కాలుష్యంపై 108 రోజుల కార్యాచరణ.. మండిపడ్డ నేతలు
- డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం



నాగారం నవంబర్ 03 : జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల వెలువడుతున్న దు ర్వాసన, పర్యావరణ కాలుష్యం, ప్రజారోగ్య స మస్యలకు శాశ్వత పరిష్కారం సాధించడమే ల క్ష్యంగా మంగళవారం నాగారంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహిం చారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ క మిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచా ర్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా తోటకూర వజ్రే ష్ యాదవ్ మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ స మస్య అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబ ంధించినది కాదని, ఇది లక్షలాది మంది ప్రజల ప్రాణాలతో, ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ప్రజా సమస్య అని స్పష్టం చేశారు. సమస్య పరిష్కార ం కోసం పార్టీలకతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటం చేయాలని పిలుపుని చ్చారు.108 రోజుల పోరాట కార్యాచరణ: బాధితులకు న్యాయం జరిగే వరకు దశలవా రీగా ఉద్యమాన్ని కొనసాగించేందుకు సమావేశ ంలో 108 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళి కను రూపొందించారు.

అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్థానికకాలనీ సంక్షేమ సంఘాలను సమన్వయం చేసుకుం టూ ఉద్య మాన్ని ఉధృ తం చేయాలని నిర్ణయించారు.

హాజరైన వివిధ పార్టీల ప్రజాప్రతిని ధులు, జేఏసీ నేతలు:ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిపిఐ (మాస్‌లైన్) నాయకులు గడ్డం సదా నందం, సిపిఎం నేత పి. సత్యం, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే దమ్మైగూడ జేఏసీ చైర్మన్ శంక ర్ నాయక్, జవహర్ నగర్ జేఏసీ కన్వీనర్ షేక్ షావలీ, నాయకులు సా మీ రెడ్డి, సంజీవ రెడ్డి, తెలంగాణ రక్ష ణ సమితి పార్టీ అధ్యక్షురాలు మేక లలి త యాదవ్, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు శాంతి కోటేష్ గౌడ్, ప్రణీ త, శ్రీనివాస్,కావ్య, మల్లేష్ యాదవ్, వివిధ పార్టీల అధ్యక్షులు, అఖిల పక్ష నాయకు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పోర్ట్స్ , బిజినెస్ న్యూస్

ఐసీసీ యాంటీ డోపింగ్ నిబంధనల ఉల్లంఘన..
ఐర్లాండ్ క్రికెటర్‌పై సస్పెన్షన్

ప్రిస్క్రిప్షన్ మందుల వినియోగంలో నిబంధనల ఉల్లంఘన.. తప్పిదాన్ని అంగీకరించిన రెబెక్కా స్టోకెల్.. ఐసీసీ విచారణ పూర్తయ్యే వరకు ఆటకు దూరం



డబ్లిన్: ఐర్లాండ్ మహిళా క్రికెటర్ రెబెక్కా స్టోకెల్ ఐసీసీ యాంటీ డోపింగ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు అంగీకరించడంతో స్వచ్ఛంద సస్పెన్షన్‌కు అంగీకరించారు. ప్రిస్క్రిప్షన్ మందుల వినియోగానికి సంబంధించిన నిబంధనలు పాటించకపోవడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) క్రమశిక్షణా విచారణ చేపట్టింది. 2026 జూన్ 23న పోటీల సమయంలో నిర్వహించిన డోపింగ్ పరీక్షలో ఆమె నమూనాలో నిర్దిష్ట పదార్థం ఉన్నట్లు తేలింది. అనంతరం ఐసీసీ నుంచి సమాచారం అందడంతో తన తప్పిదాన్ని ఆమె అంగీకరించారు. అక్టోబర్ 23 నుంచి స్వచ్ఛంద సస్పెన్షన్‌లోకి వెళ్లారు. విచారణ పూర్తయ్యే వరకు ఆమెపై ఈ నిషేధం కొనసాగనుంది. **పోటీ ప్రయోజనం కోసం కాదు..** తాను వినియోగించిన మందు ఆటలో అదనపు ప్రయోజనం పొందేందుకు ఉపయోగించినది కాదని, ఈ ఉల్లంఘన అనుకోకుండా జరిగిందని రెబెక్కా వెల్లడించారు. అయినప్పటికీ యాంటీ డోపింగ్ మార్గదర్శకాలను పాటించాల్సిన బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. తన తప్పును పూర్తిగా అంగీకరిస్తున్నానని, వీలైనంత త్వరగా తిరిగి ఐర్లాండ్ జట్టుకు ఆడాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. **109 అంతర్జాతీయ మ్యాచ్‌లు** 26 ఏళ్ల రెబెక్కా 2017లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశారు. ఇప్పటివరకు ఐర్లాండ్ తరఫున 29 వన్డేలు, 80 టీ20లు కలిపి మొత్తం 109 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. ఈ ఘటనపై ఐసీసీ తుది నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. క్రమశిక్షణా విచారణ

భువనేశ్వర్ కుమార్ కెరీర్‌కు
ముగింపు పలికినట్లేనా?

- న్యూజిలాండ్ సిరీస్‌లో పేలవ ప్రదర్శన.. భువీపై అశ్విన్ కీలక వ్యాఖ్యలు.. షమీకి జట్టులో అవకాశం ఇవ్వాలని సూచన



న్యూఢిల్లీ: భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అంతర్జాతీయ క్రికెట్ భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన ఐదు టీ20ల సిరీస్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో అతడి కెరీర్‌పై చర్చ మొదలైంది. నాలుగేళ్ల విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగొచ్చిన భువీ తన పునరాగమనాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. **ఐపీఎల్ ఫామ్.. అంతర్జాతీయ స్థాయిలో కరువు!** ఐపీఎల్-2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున భువనేశ్వర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 16 మ్యాచ్‌ల్లో 28 వికెట్లు తీసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతోనే నాలుగేళ్ల తర్వాత భారత టీ20 జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో మాత్రం తన ఐపీఎల్ ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం ఒక వికెట్ మాత్రమే తీసి, ఓవర్లకు 11.50 పరుగుల చొప్పున సమర్పించుకున్నాడు. **భువీ పునరాగమనం కష్టమే: అశ్విన్** తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడిన అశ్విన్.. ఐపీఎల్‌లో కనిపించిన బౌలింగ్ వేగం, తీవ్రత న్యూజిలాండ్ సిరీస్‌లో కనిపించలేదని పేర్కొన్నాడు. భువీ తన ఫామ్‌ను నిరూపించుకోలేకపోయాడని, ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడి బౌలింగ్ మధ్య చాలా తేడా ఉందని వ్యాఖ్యానించాడు. అతడి భారత జట్టు అధ్యాయం బహుశా ముగిసినట్లేనని, తిరిగి జట్టులోకి రావడం చాలా కష్టమని అభిప్రాయపడ్డాడు. **షమీకి అవకాశం ఇవ్వాలి** మరోవైపు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ ప్రస్తుత ఫామ్‌పై అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. రంజీ ట్రోఫీలో షమీ నిలకడగా వికెట్లు తీస్తూ మంచి లయలో ఉన్నాడని తెలిపాడు. ప్రస్తుతం భువనేశ్వర్‌తో పోలిస్తే షమీ మెరుగైన బౌలింగ్ లయలో ఉన్నాడని, సెలక్టర్లు అతడి పేరును పరిశీలించాలని సూచించాడు. దీంతో భువీ అంతర్జాతీయ

మైదానంలో విషాదం.. గోల్‌కీపర్‌తో ఢీకొని స్పెయిన్ ఫుట్‌బాలర్

గోల్ కోసం పోరాడుతూ తీవ్ర ప్రమాదం.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత.. 30 ఏళ్ల ఆటగాడి మృతితో ఫుట్‌బాల్ ప్రపంచంలో విషాదం



మాడ్రిడ్: స్పెయిన్ ఫుట్‌బాల్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మ్యాచ్ ఆడుతుండగా ప్రత్యర్థి జట్టు గోల్‌కీపర్‌తో ఢీకొన్న టెనెరిఫే క్లబ్ ఆటగాడు జీసస్ డి మిగ్వెల్ (30) మృతి చెందాడు. సోమవారం జరిగిన స్పెయిన్ రెండో డివిజన్ మ్యాచ్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకోగా, మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. **మైదానంలోనే కుప్పకూలిన ఆటగాడు** టెనెరిఫే, ఎఫ్‌సీ అండోరా జట్ల మధ్య మ్యాచ్ జరుగుతున్న సమయంలో చివరి నిమిషాల్లో బంతిని అందుకునేందుకు డి మిగ్వెల్ ముందుకు దూసుకెళ్లాడు. అదే సమయంలో అండోరా గోల్‌కీపర్ జీసస్ ఒవోనో తన గోల్‌పోస్ట్ నుంచి బయటకు వచ్చి బంతిని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఇద్దరూ బలంగా ఢీకొనడంతో డి మిగ్వెల్ ఛాతీకి తీవ్ర గాయమై మైదానంలోనే స్పృహ కోల్పోయాడు. వెంటనే వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో మ్యాచ్‌ను నిలిపివేశారు. గోల్‌కీపర్‌కు రెడ్‌కార్డు చూపించారు. **చికిత్స పొందుతూ మృతి** ప్రమాదం తర్వాత డి మిగ్వెల్‌కు గుండె స్పందన ఆగిపోవడంతో వైద్యులు అత్యవసర చికిత్స అందించి స్పందనను పునరుద్ధరించారు. అనంతరం ఆస్పత్రిలోని అత్యవసర విభాగంలో చేర్చి చికిత్స అందించారు. తొలుత అతడి పరిస్థితి నిలకడగా ఉందని క్లబ్ ప్రకటించినప్పటికీ, ఆ తర్వాత నాడీ సంబంధిత పరిస్థితి విషమించింది. చివరకు మంగళవారం ఉదయం 8 గంటలకు మరణించినట్లు టెనెరిఫే క్లబ్ అధికారికంగా వెల్లడించింది. **ఫుట్‌బాల్ ప్రపంచం సంతాపం** డి మిగ్వెల్ మృతిపై టెనెరిఫేతో పాటు ఎఫ్‌సీ అండోరా, బార్సిలోనా, రియల్ మాడ్రిడ్ తదితర క్లబ్‌లు సంతాపం వ్యక్తం చేశాయి. స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య కూడా నివాళిగా మంగళవారం జరగాల్సిన కోపా డెల్ రే, కోపా డెల్ రీనా మ్యాచ్‌లను వాయిదా వేసింది. 2025లో టెనెరిఫే జట్టులో చేరిన డి మిగ్వెల్ మృతి ఫుట్‌బాల్ అభిమానులను కలచివేసింది.



ఐపీఎల్-2027లో సంచలన ట్రేడ్ డీల్!

● ముంబైని వీడనున్న హార్దిక్ పాండ్యా? ● పంజాబ్ కింగ్స్ గురి స్టార్ ఆల్‌రౌండర్‌పై.. ప్రతిగా అర్ష్‌దీప్ సింగ్, విష్ణు వినోద్‌ను ఇచ్చేందుకు ప్రతిపాదన.. ఇరు ఫ్రాంచైజీల మధ్య కీలక చర్చలు!

న్యూఢిల్లీ: ఐపీఎల్-2027 సీజన్‌కు ముందే భారత క్రికెట్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఆటగాళ్ల బదిలీలకు సంబంధించి ఫ్రాంచైజీల మధ్య చర్చలు మొదలవడంతో క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను పంజాబ్ కింగ్స్ జట్టులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వస్తున్న వార్తలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఈ ఒప్పందంలో భాగంగా పంజాబ్ తన కీలక పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్‌ను ముంబై ఇండియన్స్‌కు ఇచ్చే ప్రతిపాదన చేసినట్లు సమాచారం. ఈ భారీ ట్రేడ్ డీల్ నిజమైతే ఐపీఎల్ జట్ల కూర్పులో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. **హార్దిక్‌పై పంజాబ్ ప్రత్యేక ఆసక్తి** పంజాబ్ కింగ్స్ ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకోవడంపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల ఆల్‌రౌండర్ కావడంతో హార్దిక్ తమ జట్టుకు ఉపయోగపడతాడని పంజాబ్ యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. గత సీజన్లలో జట్టుకు అవసరమైన సమయంలో ఆల్‌రౌండర్ల సేవలు కీలకంగా మారిన నేపథ్యంలో హార్దిక్‌ను తీసుకోవడం ద్వారా జట్టు సమతూకాన్ని పెంచుకోవాలని చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ బదిలీపై ఇరు జట్ల మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ తుది ఒప్పందం కుదిరినట్లు అధికారికంగా ప్రకటించలేదు. **అర్ష్‌దీప్ సింగ్ ముంబైకి?** ఈ ట్రేడ్ ప్రతిపాదనలో అర్ష్‌దీప్ సింగ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. పంజాబ్ కింగ్స్‌కు ఎన్నో సీజన్లుగా సేవలందిస్తున్న అతడు భారత జట్టులోనూ కీలక పేసర్‌గా గుర్తింపు పొందాడు. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో కొత్త బంతితో పాటు డెత్ ఓవర్లలోనూ బౌలింగ్ చేయగల సామర్థ్యం అర్ష్‌దీప్ సొంతం. అతడిని జట్టులోకి తీసుకుంటే ముంబై ఇండియన్స్ బౌలింగ్ విభాగం మరింత బలోపేతం అవుతుందని అంచనా. మరోవైపు పంజాబ్ జట్టు అర్ష్‌దీప్‌ను వదులుకోవడం అంత సులభమైన నిర్ణయం కాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. **విష్ణు వినోద్ కూడా ట్రేడ్‌లో భాగమే!** అర్ష్‌దీప్‌తో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ విష్ణు వినోద్ పేరును కూడా ఈ ఒప్పందంలో చేర్చినట్లు వార్తలు వస్తున్నాయి. వికెట్ కీపింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ ఉపయోగపడే ఆటగాడిగా విష్ణు వినోద్‌కు గుర్తింపు ఉంది. ముంబై జట్టులో వికెట్ కీపింగ్ విభాగానికి అదనపు బలం చేకూర్చే అవకాశం ఉంది. హార్దిక్‌ను తీసుకునేందుకు పంజాబ్ ఇద్దరు ఆటగాళ్లను ఇచ్చే ప్రతిపాదన చేయడం ఈ వ్యవహారంపై ఆసక్తిని మరింత పెంచింది. **హార్దిక్ ఫిట్‌నెస్‌పైనా చర్చ** మరోవైపు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ కూడా ఈ ట్రేడ్ చర్చల్లో కీలక అంశంగా మారింది. గతంలో గాయాల కారణంగా అతడు పలుమార్లు ఆటకు దూరమయ్యాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సేవలందించే ఆల్‌రౌండర్‌గా హార్దిక్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే అతడి శారీరక దృఢత్వం, నిరంతరంగా మ్యాచ్‌లు ఆడగల సామర్థ్యం జట్టుకు కీలకం కానున్నాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకునే ఇరు ఫ్రాంచైజీలు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. **నవంబర్ 17లోగా స్పష్టత వచ్చేనా?** ఐపీఎల్-2027కు సంబంధించి ఆటగాళ్ల రిటెన్షన్ గడువు సమీపిస్తుండటంతో ఈ ట్రేడ్ వ్యవహారంపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. నవంబర్ 17లోగా ఆటగాళ్ల బదిలీపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే చర్చలు జరుగుతున్నాయన్న వార్తలకు, అధికారికంగా ఒప్పందం ఖరారైన విషయానికి మధ్య తేడా ఉంది. ఇరు ఫ్రాంచైజీల నుంచి ప్రకటన వెలువడే వరకు ఈ బదిలీని ఖరారైన వ్యవహారంగా భావించలేం. ఒకవేళ హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్‌లోకి వెళితే ఆ జట్టుకు అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్ అందుబాటులోకి వచ్చినట్లవుతుంది. అదే సమయంలో అర్ష్‌దీప్ సింగ్ ముంబై జట్టులో చేరితే ఆ జట్టు పేస్ బౌలింగ్‌కు కొత్త బలం చేకూరుతుంది. ఈ ప్రతిపాదన కార్యరూపం

సెలెక్టర్ల తీరుపై సర్ఫరాజ్ ఖాన్ అసంతృప్తి!

- వరుసగా పరుగులు చేస్తున్నా జట్టులో చోటేది? విదేశీ గడ్డపైనా సెంచరీలు సాధించా ప్రతిసారీ కష్టపడటానికి కారణమేంటని ఆవేదన



ముంబై: భారత టెస్టు జట్టులో చోటు దక్కకపోవడంపై యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా పరుగులు సాధిస్తున్నప్పటికీ సెలెక్టర్లు తనను పట్టించుకోవడం లేదని ఆవేదన చెందాడు. భారత జట్టులోకి రావడానికి ప్రతిసారీ కష్టపడుతున్నా అవకాశాలు రాకపోవడంతో కొన్నిసార్లు ఎందుకు ఇంత కష్టపడాలని తనను తాను ప్రశ్నించుకుంటున్నానని తెలిపాడు. **విదేశాల్లోనూ పరుగులు సాధించా!** తనను భారత పరిస్థితుల్లో మాత్రమే ఆడగల బ్యాటర్‌గా చూస్తున్నారని సర్ఫరాజ్ పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికాలో భారత్-ఏ తరఫున 63 బంతుల్లో సెంచరీ, ఇంగ్లండ్‌లో 76 బంతుల్లో శతకం సాధించిన విషయాన్ని గుర్తుచేశాడు. విదేశీ గడ్డపై కూడా పరుగులు చేయగల సామర్థ్యం తనకు ఉందని స్పష్టం చేశాడు. అయితే సెలెక్టర్ల ఆలోచన వారి నిర్ణయమని, తన పని క్రికెట్ ఆడటమేనని పేర్కొన్నాడు. **తండ్రే తనకు స్ఫూర్తి** 2024లో న్యూజిలాండ్‌తో చివరిసారిగా భారత్ తరఫున టెస్టు ఆడిన సర్ఫరాజ్.. ఇటీవల శ్రీలంక పర్యటనకు ఎంపికైనా తుది జట్టులో అవకాశం దక్కించుకోలేకపోయాడు. న్యూజిలాండ్‌తో భారత్-ఏ పర్యటనకు కూడా ఎంపిక కాలేదు. అయినప్పటికీ దేశవాళీ క్రికెట్‌లో రాణించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. తన తండ్రి నౌషాద్ ఖాన్ కష్టపడుతున్న తీరు చూసి ప్రతిరోజూ ఉదయం ఐదు గంటలకే సాధనకు వెళ్తున్నానని చెప్పాడు. **22 కిలోల బరువు తగ్గిన బ్యాటర్** ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టిన సర్ఫరాజ్ తన బరువును 97 కిలోల నుంచి 77 కిలోలకు తగ్గించుకున్నాడు. ఎవరూ ప్రత్యేకంగా చెప్పకపోయినా తన ఆటతీరును మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో ఈ మార్పు చేసుకున్నట్లు వెల్లడించాడు. ముంబై తరఫున రంజీ ట్రోఫీలో రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో 55 పరుగులు సాధించాడు. భారత జట్టులో అవకాశం వచ్చినా, రాకపోయినా క్రికెట్ ఆడటం మాత్రం

నిధుల కొరతతో భారత బ్యాడ్మింటన్ స్టార్లకు కష్టాలు!

సొంత డబ్బులతో యూరప్ టోర్నీలు ఆడిన సింధు, లక్ష్యసేన్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిధులు నిలిపివేత.. ప్రయాణం, భోజనం, వసతి ఖర్చులూ ఆటగాళ్లపైనే.. కోచ్‌లు లేకుండానే బరిలోకి పలువురు షట్లర్లు

న్యూఢిల్లీ: అంతర్జాతీయ వేదికలపై భారత కీర్తిప్రతిష్ఠలను పెంచుతున్న బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఊహించని ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దేశం తరఫున ప్రతిష్ఠాత్మక టోర్నీల్లో పాల్గొనేందుకు యూరప్ పర్యటనకు వెళ్లిన భారత షట్లర్లకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) నుంచి నిధులు అందకపోవడంతో సొంత డబ్బులతోనే పోటీల్లో పాల్గొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు, స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సహా పలువురు ఆటగాళ్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. ఫిన్లాండ్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో వరుసగా జరిగిన నాలుగు అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొనేందుకు వెళ్లిన భారత బృందానికి ప్రయాణం, భోజనం, వసతి ఖర్చుల కోసం నిధులు అందకపోవడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. **చివరి నిమిషంలో నిధులు నిలిపివేత** భారత బ్యాడ్మింటన్ బృందం అక్టోబర్ 6న ఫిన్లాండ్‌లోని వాంటాలో ప్రారంభమైన ఆర్కిటిక్ ఓపెన్ టోర్నీతో యూరప్ పర్యటనను ప్రారంభించింది. అయితే ఈ పోటీకి కొద్ది రోజుల ముందే పర్యటనకు అవసరమైన నిధులు విడుదల కావడం లేదని ఆటగాళ్లకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ ఆర్థిక ఏర్పాట్లు చేసుకునేందుకు కూడా వారికి తగిన సమయం లేకుండా పోయింది. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) మొదటి టోర్నీకి వసతి ఏర్పాట్లు చేస్తామని చెప్పినప్పటికీ, మిగిలిన పోటీలకు ప్రయాణం, భోజనం, బస తదితర

‘రామాయణ‘ సినిమాకు భారీ ఊరట..

పైరసీపై బాంబే హైకోర్టు ఉక్కుపాదం



భారత సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ‘రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్‘ చిత్రానికి బాంబే హైకోర్టులో భారీ ఊరట లభించింది. సినిమా విడుదలకు ముందే పైరసీ భూతం నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, సినిమాను అనధికారికంగా రికార్డ్ చేయడం, స్ట్రీమింగ్ చేయడం, లేదా ఏ ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో హోస్ట్ చేయడాన్ని నిషేధిస్తూ సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది.

గాడ్‌పవర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. కాపీరైట్ హక్కుల ఉల్లంఘన జరగవచ్చనే బలమైన ఆందోళనతో వారు ‘ఆనంద్ అండ్ నాయక్‘ న్యాయ సంస్థ ద్వారా కోర్టును ఆశ్రయించారు. సినిమా స్క్రిప్ట్, పాత్రలు, ఫుటేజ్, పాటలు, రికార్డింగ్‌లతో సహా అన్ని అంశాలపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయని, వాటిని కాపాడాలని పిటిషన్‌లో కోరారు. కేవలం ఆహ్వానితుల కోసం ప్రదర్శించిన రెండు ట్రైలర్లను కొందరు రహస్యంగా రికార్డ్ చేసి డిజిటల్ నెట్‌వర్క్‌లలో వ్యాప్తి చేశారని నిర్మాతలు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సినిమా మొదటి భాగాన్ని సుమారు రూ. 2,000 కోట్లతో, రెండు భాగాలను కలిపి మొత్తం రూ. 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ మాధవ్ జమ్దార్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. “నిర్మాతలకు నిజమైన, బలమైన ఆందోళనలు ఉన్నాయని ప్రాథమికంగా అర్థమవుతోంది“ అని వ్యాఖ్యానించింది. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తులు, సంస్థలు సినిమాను పైరసీ చేయకుండా ‘డైనమిక్ ఇంజంక్షన్‘ ఉత్తర్వులు జారీ చేసింది.

అభ్యంతరకర లింకులు లేదా మిర్రర్ సైట్లను తమ దృష్టికి తెచ్చిన వెంటనే వాటిని బ్లాక్ చేయాలని లేదా తొలగించాలని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు (ఐఎస్‌పీ), సోషల్ మీడియా సంస్థలను ఆదేశించింది. దీనిపై గూగుల్, ఇతర సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులు కూడా అభ్యంతరం చెప్పలేదు.

వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ఆధారంగా నితేష్ తివారీ ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. నమిత్ మల్హోత్రా, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటిస్తున్నారు. కేసు

గేమింగ్ రంగంలోకి సూపర్ స్టార్..

షాట్‌గన్ గేమ్స్‌లో మహేశ్ బాబు పెట్టుబడి



ప్రముఖ సినీ నటుడు మహేశ్ బాబు మరో కొత్త వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాడు. ఆయన తాజాగా గేమింగ్ పరిశ్రమలో పెట్టుబడిదారుడిగా మారాడు. ముంబైకి చెందిన ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ‘షాట్‌గన్ గేమ్స్‘లో మహేశ్ వ్యూహాత్మక పెట్టుబడి పెట్టినట్టు ఆ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ కంపెనీ అంతర్జాతీయ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని పీసీ, కన్సోల్ గేమ్స్‌ను అభివృద్ధి చేస్తోంది.ఈ భాగస్వామ్యాన్ని షాట్‌గన్ గేమ్స్ సహ వ్యవస్థాపకులు జీత్ చందన్, విదిత్ మెహతా ధ్రువీకరించారు. ఈ ఒప్పందంలో భాగంగా అమెరికా, యూరప్, యూకే వంటి గ్లోబల్ మార్కెట్ల కోసం ‘టేకిడాన్ జెనెసిస్‘ పేరుతో ఒక యాక్షన్-అడ్వెంచర్ గేమ్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. ప్రముఖ దర్శకుడు విక్కీ అరోరా నేతృత్వంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. ప్రపంచ స్థాయి పీసీ, కన్సోల్ గేమ్స్‌ను భారత్ కూడా తయారు చేయగలదని నిరూపించడమే తమ లక్ష్యమని కంపెనీ వ్యవస్థాపకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహేశ్ బాబు మాట్లాడుతూ, దేశంలో సృజనాత్మక ప్రతిభకు ఎలాంటి కొదవ లేదని అన్నాడు. “కొత్త రంగంలోకి ప్రవేశించడం సంతోషంగా ఉంది. భారతీయ టాలెంట్‌పై నాకు పూర్తి నమ్మకం ఉంది“ అని ఆయన వ్యాఖ్యానించాడు. ఇప్పటికే సినిమా నిర్మాణం, థియేటర్లు, హెల్త్ అండ్ వెల్‌నెస్ వంటి పలు వ్యాపారాల్లో ఉన్న మహేశ్ బాబు, తాజాగా గేమింగ్ రంగంలోకి ప్రవేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

రాధికా ఆప్టే కామెంట్స్..

సినిమా ఒప్పుకునే ముందు తెలియదా?



తెలుగు సినిమా ఇండస్ట్రీపై బాలీవుడ్ హీరోయిన్లు విమర్శలు చేయడం కొత్తేమీ కాదు. గతంలో తాప్సీ చేసిన వ్యాఖ్యలు ఎంతటి వివాదానికి దారితీశాయో తెలిసిందే. ఇప్పుడు రాధికా ఆప్టే కూడా అలాంటి కామెంట్స్‌తో నెటిజన్ల నుంచి ప్రశ్నలు ఎదుర్కొంటున్నారు. అయితే ఈ వ్యవహారంలో హీరోయిన్ల అభ్యంతరాలను పూర్తిగా కొట్టిపారేయలేం. అదే సమయంలో సినిమాల్లో నటించడానికి అంగీకరించిన తర్వాత కొన్నేళ్లకు వాటిపై విమర్శలు చేయడాన్ని కూడా కొందరు తప్పుబడుతున్నారు. రాధికా ఆప్టే ఇటీవల అక్క ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. అందులో తన పాత్రను సొంత బంధువుతో పెళ్లికి సిద్ధం చేయడం, తనకంటే వయసులో చాలా పెద్ద హీరోతో నటించడం, సినిమా మధ్యలోనే పాత్రను చంపేయడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఆమె అక్కడ ఏదో కామెడీగా, సినిమా నచ్చినట్లు అదే రొటీన్ అన్నట్లు హైలెట్ చేయడ ఓ వర్గం నెటిజన్స్ కు నచ్చడం లేదు. ఈ వ్యాఖ్యలపై కొందరు నెటిజన్లు స్పందిస్తూ అసలు కథ నచ్చనప్పుడు సినిమా ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నిస్తున్నారు. హీరో ఎవరో, తన పాత్ర ఏంటో ముందే తెలుసుకునే అవకాశం ఉంటుంది కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో తాప్సీ కూడా తెలుగు సినిమా షూటింగ్ అనుభవాలపై ఇలాంటి విమర్శలే చేశారు. తన నాభిపై కొబ్బరికాయ వేసి పాట చిత్రీకరించడాన్ని ఓ ఇంటర్వ్యూలో సరదాగా ప్రస్తావించడం అప్పట్లో వివాదమైంది. ఆ తర్వాత తన ఉద్దేశం దర్శకుడిని అవమానించడం కాదని వివరణ ఇచ్చారు. ఈ ఏడాది కూడా దక్షిణాది సినిమాల్లో హీరోయిన్ల గ్లామర్‌కు ఇచ్చే ప్రాధాన్యం, షూటింగ్ సమయంలో ఎదురైన ఇబ్బందుల గురించి మాట్లాడారు. ఇప్పుడు రాధికా వ్యాఖ్యలతో మరోసారి అలాంటి ప్రశ్నలే వినిపిస్తున్నాయి. అయితే నెటిజన్లు అడుగుతున్న ప్రశ్నలోనూ పాయింట్ ఉంది. కథలోని కొన్ని అంశాలు నచ్చకపోతే సినిమా ఒప్పుకునే ముందే అభ్యంతరం చెప్పవచ్చు. ముఖ్యంగా సీనియర్ హీరోతో నటించడం విషయంలో వయసు తేడా ముందే తెలిసే అవకాశం ఉంటుంది. కానీ షూటింగ్ సమయంలో జరిగే ప్రతి విషయం ముందుగానే నటీనటులకు తెలుస్తుందని అనుకోలేం. కథ చెప్పినప్పుడు ఉన్న సన్నివేశాలు సెట్స్ మీదకు వెళ్లాక మారవచ్చు. కొన్ని సందర్భాల్లో దర్శకుడి నిర్ణయాలను వ్యతిరేకించే పరిస్థితి కూడా హీరోయిన్లకు ఉండకపోవచ్చు. ఒక సినిమాలో నటించినంత మాత్రాన అందులోని ప్రతి సన్నివేశాన్ని వ్యక్తిగతంగా సమర్థించినట్లు కాదు. అలాగే తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడం తప్పు కూడా కాదు. కానీ ఒకరిద్దరు దర్శకులతో ఎదురైన పరిస్థితులను మొత్తం తెలుగు ఇండస్ట్రీకి ఆపాదిస్తే మాత్రం అభ్యంతరాలు రావడం సహజం. ఎందుకంటే హీరోయిన్లకు మంచి పాత్రలు ఇచ్చిన దర్శకులు, మహిళా పాత్రలకు ప్రాధాన్యం ఇచ్చిన సినిమాలు కూడా తెలుగులో చాలానే ఉన్నాయి. రాధికా గతంలో తెలుగు సినిమా సెట్స్‌లో తనకు ఎదురైన ఇబ్బందులను చెప్పడంతో పాటు అక్కడి వ్యక్తులు తనను ఆప్యాయంగా చూసుకున్న సందర్భాలను కూడా గుర్తుచేసుకున్నారు.

‘మెగా’ ఇంట్లో పెళ్లి బాజాలు.

. సాయి దుర్గా తేజ్ పెళ్లి ఫిక్స్?..

డిసెంబర్‌లో వివాహ ముహూర్తం?



టాలీవుడ్‌లో మరోసారి పెళ్లిళ్ల సందడి మొదలైంది. ఒకేసారి ఇద్దరు యువ హీరోల పెళ్లిళ్ల విషయంపై ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. మెగా హీరో సాయి దుర్గా తేజ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారని ప్రచారం జోరుగా సాగుతుండగా, మరో యంగ్ హీరో తేజ సజ్జా తన పెళ్లి వార్తను అధికారికంగా ప్రకటించారు.మెగా కుటుంబంలో మరో పెళ్లి వేడుకకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. సాయి దుర్గా తేజ్ వివాహం చేసుకోబోతున్నారంటూ వస్తున్న వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ప్రచారం ప్రకారం, నవంబర్ 5న హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య సాయి తేజ్ నిశ్చితార్థం జరగనున్నట్లు సమాచారం. అయితే, ఆయన వివాహం చేసుకోబోయే అమ్మాయి వివరాలను చాలా గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. ఇక, డిసెంబర్ 10న వివాహం జరిపి, ఆ తర్వాత సినీ ప్రముఖుల కోసం ప్రత్యేకంగా రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సాయి తేజ్ ‘సంబరాల ఏటి గట్టు’ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ వార్తలపై మెగా కుటుంబం నుంచి గానీ, సాయి తేజ్ నుంచి గానీ అధికారిక ప్రకటన వస్తేనే పూర్తి స్పష్టత రానుంది.

టైగర్ ష్రాఫ్ ఘటన ఎఫెక్ట్..

భద్రతా వలయంలోకి బాలీవుడ్.. బిక్కుబిక్కుమంటున్న స్టార్లు!



బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ పై జరిగిన కాల్పుల ఘటన యావత్ సినీ పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన సినీ ప్రముఖులు తమ భద్రతపై దృష్టి సారించారు. ఇప్పటికే పలువురు స్టార్లకు బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, తాజాగా నటుడు తుషార్ కపూర్‌కు కూడా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అయితే, ఈ బెదిరింపులు నిజమా? లేక ఆకతాయిల పనా? అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో బాలీవుడ్‌లో భయానక వాతావరణం నెలకొంది.ఈ ఘటన తర్వాత సెలబ్రిటీల నుంచి భద్రత కవరేజీ కోసం డిమాండ్ పెరిగిందని నటుడు, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకుడు రోనిత్ రాయ్ ‘ఎన్డీటీవీ‘తో మాట్లాడుతూ ధ్రువీకరించారు.

“ఇది నిజమే.. సెలబ్రిటీల నుంచి భద్రతను పెంచాలనే డిమాండ్ వస్తోంది. ఇదంతా ముందు జాగ్రత్త చర్యల్లో భాగమే. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నారు“ అని ఆయన వివరించారు. పలువురు ప్రముఖులకు భద్రత కల్పిస్తున్న సిబ్బంది కూడా కాల్పుల ఘటన తర్వాత తమ క్లయింట్ల భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.

ఈ ఘటన పరిశ్రమలోని నటీనటులు, దర్శకులు, నిర్మాతల్లో భయాన్ని నింపిందని ‘ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్‘ (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) అధ్యక్షుడు బీఎన్ తివారీ అన్నారు. ఎన్డీటీవీతో ఆయన మాట్లాడుతూ.. “ప్రతి ఒక్కరూ భయపడుతున్నారు. ఎవరూ ఊహించని విధంగా ఈ ఘటన జరిగింది. పట్టపగలు, జనం మధ్యలో, పోలీస్ స్టేషన్ ముందే కాల్పులు జరగడం సహజంగానే భయాన్ని సృష్టించింది. కళాకారులు అందరూ అప్రమత్తంగా ఉన్నారు. ప్రాణం అందరికీ విలువైందే కాబట్టి ఈ భయం అందరిపైనా ప్రభావం చూపుతోంది“ అని అన్నారు.

“దీన్ని భయం అనడం కంటే, ముందు జాగ్రత్త చర్య అనడం సరైంది. అనవసరంగా బయట ప్రదేశాలకు వెళ్లడం, కారణం లేకుండా ఇతరులను కలవడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండటం మంచిది“ అని తివారీ సూచించారు.భద్రత పెరిగిన విషయం ప్రముఖుల బహిరంగ కార్యక్రమాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతి ఆదివారం అభిమానులతో ముచ్చటించే అమితాబ్ బచ్చన్, ఈసారి తన జుహూ నివాసం వెలుపల ఒక బుల్లెట్‌ప్రూఫ్ గ్లాస్ ఎన్‌క్లోజర్ వెనుక నుంచి అభివాదం చేశారు. ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్ దగ్గరుండి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.నిన్న షారుఖ్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసం ‘మన్నత్‘ వద్ద కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించి, అభిమానులను మొదట బంగ్లా దగ్గరకు అనుమతించలేదు. తర్వాత షారుఖ్ తన కుటుంబంతో కలిసి టెర్రస్‌పైకి వచ్చి, అభిమానులకు చాలా దూరం నుంచే అభివాదం చేశారు. సాధారణంగా చేసే విధంగా కాంపౌండ్ వాల్ దగ్గరకు రాలేదు.

ఇదిలా ఉంటే.. టైగర్ ష్రాఫ్ ఇంటి వద్ద కాల్పులకు పాల్పడిన షూటర్లు.. అమితాబ్ బచ్చన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్, అక్షయ్ కుమార్ వంటి ఇతర స్టార్ల ఇళ్ల వద్ద కూడా రెక్కీ నిర్వహించినట్లు వచ్చిన నివేదికలు ఆందోళనను మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా సీనియర్ వర్కర్స్ అసోసియేషన్ బాలీవుడ్ ప్రముఖులకు పటిష్ఠమైన భద్రత కల్పించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసింది. మొత్తం మీద ఈ కాల్పుల ఘటన సినీ పరిశ్రమలో వ్యక్తిగత భద్రత అనే అంశాన్ని మరోసారి తీవ్రంగా చర్చకు తెచ్చింది.